www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
మంగళవారం
09-07-2024
సంపుటి : 01 | సంచిక : 66 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS


డా॥ కాచం సత్యనారాయణ CMD

## చంద్రబాబు ఎంట్రీయే ఓ గేమ్

- బీజేపీ ఆడుతున్న నాటకం ఇది
- ఏపీలో పవన్ కళ్యాణ్‌ను ముందు పెట్టింది
- తెలంగాణలో చంద్రబాబును దించింది
- బీజేపీ ఆలోచన అంతా కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ మీదనే..
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



2

## అధికారులపై కేసులు పెట్టండి

- ఫీర్జాదిగూడలో కూల్చిన ఇళ్లకు పరిహారం చెల్లించండి
- ప్రభుత్వానికి దమ్ముంటే భూములపై విచారణ జరిపించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల రాజేందర్ సవాల్



2



## 2029లో ఏపీకి కాబోయే సీఎం

# వైఎస్ షర్మిలనే

### ప్రస్తుతం అధికారంలో ఉన్నది బీజేపీనే..

**ఏపీలో ప్రతిపక్ష పార్టీనే లేదు..**

కడపలో ఉప ఎన్నికలు వస్తాయి..

షర్మిల తరుపున నేనే వచ్చి ప్రచారం చేస్తా

మంగళగిరిలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మంగళగిరిలో వైఎస్ఆర్ జయంతి సభలో పాల్గొన్న తెలంగాణ సీఎం

**విశ్వంభర, మంగళగిరి :**

ఏపీ రాజకీయాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ప్రతిపక్షమే లేదన్నారు. ఏపీలో అధికారంలో ఉన్నది బీజేపీయే అని, బీజేపీ అంటేనే చంద్రబాబు, జగన్, పవన్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. వీరంతా మోదీ పక్షమే అని ఆయన తేల్చి చెప్పారు. మంగళగిరిలో వైఎస్ఆర్ జయంతి సభలో పాల్గొని మాట్లాడిన రేవంత్ రెడ్డి కామెంట్స్ ఏపీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఆంధ్రప్రదేశ్ లో ప్రజల కోసం ఉన్నది, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడేది వైఎస్ షర్మిల మాత్రమే అని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. అంతేకాదు.. 2029లో షర్మిల ఏపీకి ముఖ్యమంత్రి అవుతారని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తల త్యాగం, ఆమె పోరాటం వృథా కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులుగా వారసత్వం రాదని, ఆశయాలు మోసే వారికి మాత్రమే వారసత్వం వస్తుందని రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కాంగ్రెస్ గెలుపునకు, కార్యకర్తల కోసం తెలంగాణ కాంగ్రెస్ అండగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఏపీలో కాంగ్రెస్‌కు మిగతా2లో...

# కేటీఆర్ పాదయాత్ర?

## బీఆర్ఎస్ సంచలన వ్యూహం

ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు ప్లాన్

పాదయాత్ర ట్రెండ్ కలిసొస్తుందని నమ్మకం

> భారత రాష్ట్ర సమితిని మరోసారి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయన పాదయాత్ర చేస్తారనే ప్రచారం జరుగుతోంది. త్వరలో తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలను కలుపుతూ కేటీఆర్ పాదయాత్ర చేస్తారని సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు. ప్రస్తుతం ఓటమి బాధలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. కొంత మంది పార్టీలు వదిలి వెళ్లిపోతున్నారు. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ కు భారీ యాక్టివిటీ ఉండాలని.. కీలక నేతలు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలన్న అభిప్రాయం ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.



**విశ్వంభర, హైదరాబాద్ :**

ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు పాదయాత్ర పెద్ద అస్త్రం . ప్రతి సారి ఎన్నికల సీజన్ కు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక నేతలు పాదయాత్రలు చేస్తూనే ఉన్నారు. వైఎస్ రాజశేకర్ రెడ్డి, చంద్రబాబు, జగన్, షర్మిల , లోకేష్ వరకూ పాదయాత్రలు చేశారు. వారు పాదయాత్రలు చేసినప్పుడల్లా మంచి ఫలితాలు సాధించారు. అయితే షర్మిల మాత్రం రెండు సార్లు పాదయాత్రలు చేసినా ప్రయోజనం పొందలేకపోయింది. మిగతా2లో...





## కాంగ్రెస్‌లో పదవుల జాతర

**35 మందికి కార్పొరేషన్ల పదవులు**

- టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్‌గా నిర్మలా జగ్గారెడ్డి
- పొదెం వీరయ్యకు అటవీశాఖ కార్పొరేషన్
- పార్టీలో చురుగ్గా పని చేసిన వారికే పదవులిచ్చిన సీఎం
- ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడినవారికి పదవులు

**విశ్వంభర, హైదరాబాద్**

ఎంతో కాలంగా ఊరిస్తూ వస్తున్న కార్పొరేషన్ల పదవులను కాంగ్రెస్ సర్కార్ ఎట్టకేలకు భర్తీచేసింది. పలు కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు మిగతా2లో...

## హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీ



**తెలంగాణ యువతను ప్రపంచంలోనే మెరుగైన నైపుణ్యం విద్యార్థులుగా తీర్చిదిద్దుతాం**

- ఈ నెల 23లోపు నివేదిక సమర్పించండి.. 24 గంటల్లో నిర్ణయం తీసుకుంటాం
- అధికారులు, మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- మంత్రులతో కలిసి స్కిల్ డెవలప్ మెంట్ పై సమావేశం

**విశ్వంభర, హైదరాబాద్:**

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి 24 గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్ మెంట్ పై సమావేశం అయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మిగతా2లో...



## చంద్రబాబు రహస్య అజెండా ఇదే

- తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలు కాదు..
- తెలుగుదేశం పార్టీ ప్రయోజనాలే చంద్రబాబు లక్ష్యం
- 'తెలంగాణలో టీడీపీని బలపరుస్తాం' వ్యాఖ్యలకు ఇదే నిదర్శనం
- సినీ నటి విజయశాంతి ట్వీట్

2

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## కాంగ్రెస్‌లోకి మరో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

- సీఎం రేవంత్ రెడ్డితో చల్లా భేటీ
- నేడు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం
- బీఆర్ఎస్‌లో ఆగని ఫిరాయింపుల కుంపటి



2



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
| --- | --- |
| ₹ 114 | ₹ 136 |
| స్కిన్ | స్కిన్‌లెస్ |
| ₹ 197 | ₹ 224 |

## కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులను మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం

- ప్రజలు తిరగబడుతారు..

మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు

- అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకులే..
- క్రమబద్ధీకరించిన ప్లాట్ల ఇళ్లను ఎలా కూలగొడతారు..?
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి కేటీఆర్

2



# కాంగ్రెస్‌లోకి మరో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరే సిట్టింగ్ ల సంఖ్య రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. మరో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. మంగళవారం హస్తం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ అయినట్టు సమాచారం. ఈ క్రమంలో సోమవారం చల్లా వెంకట్రామిరెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని జూబిలీహిల్స్ లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. అయితే సీఎం రేవంత్ రెడ్డిని చల్లా మర్యాదపూర్వకంగా కలిసారని, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సాగునీరు అందించే నెట్టింపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. కాగా, సాధారణ ఎన్నికలు ముగిసిన అనంతరం కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది. పార్టీని బలోపేతం చేసేందుకు ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమవైపునకు తిప్పుకునేందుకు పావులు కదుపుతోంది. ఆ విషయంలో సక్సెస్ కూడా అవుతున్నట్టుగానే కనిపిస్తోంది. అయితే పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఎమ్మెల్యేలను జాయిన్ చేసుకున్నప్పటికీ అంతకంటే ముఖ్యంగా ఎమ్మెల్సీల సంఖ్యాబలం ఇప్పుడు కాంగ్రెస్ కి చాలా అవసరం. ఏదైనా బిల్లు పాస్ అవ్వాలంటే శాసన సభలోనే కాదు శాసన మండలిలోనూ మెజారిటీ సభ్యుల ఆమోదం అవసరం. కానీ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఆరుగురే ఉన్నారు. దీంతో ఎమ్మెల్సీలను సైతం లాక్కునే పనిలో పడింది హస్తం పార్టీ. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ గూటికి చేరారు. దండే విఠల్, భాను ప్రసాద్, బి. దయానంద్, ప్రభాకర్ రావు, ఎగ్గె మల్లేశం, బసవరాజు సారయ్యలు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదే బాటలో చల్లా వెంకట్రామిరెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జోరందుకుంది. ఈరోజు ఆయన సీఎంని కలవడం ఆ వార్తలకి మరింత బలాన్ని చేకూరుస్తోంది. అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజేయుడు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే మహబూబ్ నగర్ లో బీఆర్ఎస్ ఖాళీ అవనుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం



**విశ్వంభర, హైదరాబాద్ :** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేయించండి. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని కేటీఆర్ గుర్తు చేసారు.

# అధికారులపై కేసులు పెట్టండి

**విశ్వంభర, మేడ్చల్ :** ఫీర్జాదిగూడ మున్సిపాలిటీలో కూల్చివేతలపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఫీర్జాదిగూడ మున్సిపాలిటీలోని పర్వతపురంలో కూల్చివేతలు అక్రమమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులపై కేసులు పెట్టాలని.. కూల్చిన ఇళ్లకు పరిహారం, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని ఈటల పేర్కొన్నారు. ఈ భూముల విషయంలో దమ్ముంటే ప్రభుత్వం విచారణ జరపాలని ఎంపీ సవాల్ విసిరారు. పేద మధ్య తరగతి వారు రూపాయి రూపాయి పోగు చేసి కొనుక్కున్నారని.. అన్ని అనుమతులు తీస్కొని ఇల్లు కట్టుకుంటే ఇవాళ కూలగొట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదల ఇళ్లు కుల్చివేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆనాడు అనుమతులు అధికారులే ఇచ్చారు.. ఈనాడు వచ్చి కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అయినా, రేవంత్ ప్రభుత్వం అయినా పేదలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. గంజాయి అమ్మేవాళ్ళను ఆపే తెలివి లేదు కానీ వందల మంది పోలీసులను వేసుకొని పేదల ఇళ్లు కూలగొట్టడానికి వెళ్లారంటూ ఎద్దేవా చేశారు. గతంలో ఇలాంటి చర్యలకు పాల్పడితేనే కేసీఆర్ ఓడిపోయారన్నారు. ఒళ్లు వంచి కష్టపడి కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని.. కేసీఆర్ మీద వ్యతిరేకతతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. రెవెన్యూ మంత్రికి తెలియకుండానే రెవెన్యూ అధికారులు పేదల ఇళ్లు కూల్చారంటూ ఆగ్రహించారు. పేదల మీద దండయాత్ర చేయడమే న్యాయమా అంటూ ప్రశ్నించారు. అందినకాడికి దండుకోవాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారన్నారు. చట్టం మరచి, బాధ్యత మరచి బానిసలుగా పని చేస్తే జైలుపాలు అయిన అధికారులు ఉన్నారన్నారు. అధికారులు సత్యం ప్రకారం పని చేయాలని.. రెవెన్యూ అధికారులకు హెచ్చరిస్తున్నామని.. చట్టానికి అనుగుణంగా పని చేయాలని.. పేదల మీద దౌర్జన్యం చేయొద్దని ఈటల రాజేందర్ సూచించారు.



# 2029లో ఏపీకి కాబోయే సీఎం వైఎస్ షర్మిలనే

(మొదటి పేజీ తరువాయి)

అండగా నిలుస్తామని చెప్పటానికి మంత్రివర్గంతో సహా ఇక్కడికి వచ్చామన్నారు. కడప ఉపఎన్నికలు వస్తాయనే ప్రచారం జరుగుతోందన్న సీఎం రేవంత్.. అదే జరిగితే కడపలో ప్రతి ఊరు తిరగటానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఎక్కడైతే కాంగ్రెస్ కి దెబ్బ తగిలిందో అదే కడప నుంచే మళ్ళీ ఏపీ కాంగ్రెస్ జెండా ఎగరవేయటానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. "రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరిగినపుడు వైఎస్ఆర్ లేని లోటుపై చర్చ జరుగుతుంది. రెండు రాష్ట్రాల్లో వైఎస్సార్ కు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. మండలిలో బలమైన వాదన వినిపించి వైఎస్సార్ దృష్టిలో పడేందుకు రాత్రంతా ప్రిపేర్ అయ్యే పరిస్థితి అప్పట్లో ఉండేది. సభలో ప్రశ్నించే వారిని ప్రోత్సహించే విధంగా సమాధానం ఇవ్వాలనేది వైఎస్సార్ విధానం. ఇది వైఎస్ఆర్ నుంచి మేం నేర్చుకున్నాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా వైఎస్ఆర్ వ్యవహరించిన తీరు ఆదర్శంగా తీసుకోవాలి. ప్రతిపక్షాలు, కార్మిక సంఘాలు చెప్పే సమస్యలు వినేందుకు సీఎంగా సమయం ఇచ్చేవారు. ఆయన స్ఫూర్తితో రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. రాహుల్ పాదయాత్ర వల్ల కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది. 100 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష పాత్రను రాహుల్ పోషిస్తున్నారు.



వైఎస్ఆర్ అంటేనే మాట తప్పడు, మడమ తిప్పడు. 20 ఏళ్లు ప్రతిపక్షంలో కొట్లాడితే ఇప్పుడు సీఎం అయ్యాను. ఏపీలో ఇప్పటి పరిస్థితులు చూస్తుంటే షర్మిల కూడా గతంలో వైఎస్సార్ మాదిరి పని చేస్తోంది. 1999లో వైఎస్సార్ మాదిరి షర్మిల ఇపుడు ఏపీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంగా పనిచేస్తోంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకించేవారు**

**వైఎస్ వారసుడు కాదు**

రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకించేవారు వైఎస్ రాజశేఖరరెడ్డి వారసులు కాబోరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో వైఎస్ 75 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. జగన్ ఇటీవలి ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందుకూడా జాతీయ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయటానికి కృషి చేసేవారే వైఎస్ వారసులు అవుతారని రేవంత్ అన్నారు. రాహుల్‌ను ప్రధానిని చేయటమే తన లక్ష్యమని వైఎస్ ఎప్పుడూ చెప్పేవారని రేవంత్ గుర్తు చేసుకున్నారు. రాహుల్ పాదయాత్రకు కూడా వైఎస్ పాదయాత్రే స్ఫూర్తి అన్నారు. ఆయన ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడిగా రాణిస్తున్నారని, ప్రధాని పదవికి ఒక్క అడుగు దూరంలోనే ఉన్నారని చెప్పారు. రాహుల్ ప్రధాని కావటం నేటి చారిత్రక అవసరం అన్నారు. పేదల గుండెల్లో వైఎస్ ముద్ర చాలా బలంగా ఉందని, తాము ప్రారంభించిన ఆరు గ్యారెంటీలకు ఆయనే స్ఫూర్తి అని చెప్పారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ఇవాళ 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని చెప్పారు.

# హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.

**ప్రపంచంలోనే మెరుగైన నైపుణ్యం విద్యార్థులుగా..**

తెలంగాణ యువతను ప్రపంచంలోనే మెరుగైన నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలని సంకల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని



ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# కాంగ్రెస్‌లో పదవుల జాతర

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. చాలా మంది ఆశావహులు ఎంపి ఎన్నికలకు ముందే నామినేటేడ్ పదవులకు దరఖాస్తు చేసుకున్నారు. పార్టీలో చురుగ్గా పని చేసిన వారికి సీఎం రేవంత్ రెడ్డి ఈ పదవులను అప్పగించారు. ఎన్నికలవేళ టికెట్ ఆశించి భంగపడినవారికి కూడా పదవులు దక్కాయి. 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జీవో విడుదల చేశారు. వీరంతా రెండేండ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు.

**కార్పొరేషన్లకు ఛైర్మన్ల లిస్ట్...**

**ఎండీ రియాజ్:** తెలంగాణ స్టేట్ గ్రంథాలయ పరిషద్

**పోడెం వీరయ్య:** తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్

**కాల్వ సుజాత:** తెలంగాణ స్టేట్ ఆర్య వైశ్య కార్పోరేషన్

**ఆర్ గురునాథ్ రెడ్డి:** తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పోరేషన్

**ఎన్ గిరిధర్ రెడ్డి:** తెలంగాణ స్టేట్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్

**జనక్ ప్రసాద్:** తెలంగాణ స్టేట్ మినిమమ్ వేజస్ అడ్వజరీ బోర్డ్

**ఎం విజయ బాబు:** తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్

**చల్లా నరసింహ రెడ్డి:** తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కోఆపరేషన్ లిమిటెడ్

**కె. నరేందర్ రెడ్డి:** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ

**ఇ.వెంకట్రామి రెడ్డి:** కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ

**రాంరెడ్డి మల్రెడ్డి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ

**M.A. జబ్బార్:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్

**నాయుడు సత్యనారాయణ :** తెలంగాణ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్

**అనిల్ ఎరావత్:** తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్

**నిర్మల జగ్గారెడ్డి:** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కార్పొరేషన్ లిమిటెడ్

**ఐతా ప్రకాష్ రెడ్డి:** తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్



**మన్నె సతీష్ కుమార్ :** తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవల అభివృద్ధి కార్పొరేషన్

**ఎన్.ప్రీతమ్ :** తెలంగాణ స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్

**నూతి శ్రీకాంత్ :** తెలంగాణ స్టేట్ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్

**బెల్లయ్య నాయక్ :** తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్

**కె.తిరుపతి:** తెలంగాణ స్టేట్ గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్

**జె.జైపాల్ :** మోస్ట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్

**పటేల్ రమేశ్ రెడ్డి:** తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్

**ఎం.ఏ.ఫహీం :** తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్

**బండ్రు శోభారాణి:** తెలంగాణ స్టేట్ ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్

**ఎం.వీరయ్య:** తెలంగాణ స్టేట్ వికలాంగుల కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్

**కె.శివ సేనారెడ్డి:** తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్

**అలేఖ్య పుంజల:** తెలంగాణ సంగీత నాట్య అకాడమీ ఛైర్మన్

**ఎస్. అన్వేష్ రెడ్డి:** తెలంగాణ రాష్ట్ర విత్తనాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్

**కాసుల బాల రాజు:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి ఛైర్మన్

**జంగా రాఘవరెడ్డి:** తెలంగాణ రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్స్ ఉత్పత్తిదారుల ఛైర్మన్

**మనాల మోహన్:** తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్

**రాయల నాగేశ్వరావు రావు:** తెలంగాణ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్

**జ్ఞానేశ్వర్ ముదిరాజ్:** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్

**మెట్టు సాయి కుమార్:** తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘ ఛైర్మన్

**మాజీ కేంద్రమంత్రి కోడలికి నామినేటెడ్ పోస్ట్:**

దివంగత మాజీ కేంద్రమంత్రి పుంజల శివశంకర్ కోడలిని నామినేటెడ్ పోస్టు వరించింది. డాక్టర్ అలేఖ్య పుంజల ని తెలంగాణ సంగీత నాట్య అకాడమీ ఛైర్ పర్సన్ గా ప్రభుత్వం నియమించింది. అలేఖ్య కూచిపూడి కళాకారిణి, నాట్య గురువు. తెలుగు విశ్వవిద్యాలయంలో నృత్య బోధకురాలిగా అనేకమందికి నృత్యశిక్షణ ఇచ్చిన అలేఖ్య, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ హోదాని అందుకున్న తొలి మహిళగా రికార్డు సృష్టించారు. శివశంకర్ కుమారుడు వినయ్ కుమార్ తో అలేఖ్య వివాహం జరిగింది. వీరిది ప్రేమ వివాహం. వినయ్ కుమార్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యనిపుణులుగా పనిచేస్తూ, రాజకీయాలలో ఉన్నారు.

# కేటీఆర్ పాదయాత్ర?

(మొదటి పేజీ తరువాయి)

అయితే అది అందరికీ వర్కవుట్ అయ్యే సూచనలు లేవు. షర్మిల తెలంగాణ మొత్తం పాదయాత్ర చేశారు కానీ.. కనీసం తనకైనా డిపాజిట్ వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించి .. తర్వాత కాంగ్రెస్ లో విలీనం అయిపోయారు. బీజేపీ నేత బండి సంజయ్ కూడా విడతల వారీగా పాదయాత్ర చేశారు కానీ కీలక సమయంలో ఆయనను టీ బీజేపీ చీఫ్ పదవి నుంచి తప్పించడంతో పాదయాత్ర ఆగిపోయింది. బీజేపీ కూడా మంచి ఫలితాలు అసెంబ్లీ ఎన్నికల్లో సాధించలేకపోయింది. ఏపీలో నారా లోకేష్ చేసిన యవగళం పాదయాత్ర టీడీపీకి అధికారాన్ని దగ్గర చేసిందని అనుకోవచ్చు.

**కేటీఆర్ పాదయాత్ర బెటర్ అనే ఆలోచనలో బీఆర్ఎస్ క్యాడర్**


ప్రస్తుతం బీఆర్ఎస్ ఉన్న గడ్డు పరిస్థితుల్లో కేటీఆర్ కూడా పాదయాత్ర చేయాలని ఆ పార్టీ క్యాడర్ కోరుకుంటోంది. పాదయాత్రలు చేస్తే మంచి ఫలితాలు వచ్చిన చరిత్ర ఉండటంతో కేటీఆర్ కూడా అదే తరహాలో పాదయాత్ర చేస్తే బాగుంటుందని బీఆర్ఎస్ క్యాడర్ ఆలోచన. అందుకే ఆయనపై ఒత్తిడి పెంచేందుకు సోషల్ మీడియా ద్వారా ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. కానీ ఇప్పుడే అలాంటి ప్రయత్నాలు చేయలేమని.. ఎన్నికలకు ఏడాది లేదా ఏడాదిన్నర ముందు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. ప్రస్తుతం కవిత బెయిల్ పిటిషన్లపై ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై కేటీఆర్ న్యాయనిపుణులతో చర్చలు జరుపుతున్నారు.

# చంద్రబాబు ఎంట్రీయే ఓ గేమ్



**విశ్వంభర, నాంపల్లి :** రాజకీయాల్లో విచిత్రమైన మార్పులు, చేర్పులు జరుగుతాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలో బీజేపీ పొలిటికల్ గేమ్ ఆడినట్లే తెలంగాణలోనూ మొదలు పెట్టిందని తెలిపారు. బీజేపీ ఆంధ్రలో పవన్ కల్యాణ్‌ను, తెలంగాణలో చంద్రబాబును ముందు పెట్టిందని చెప్పారు. పదేళ్ల తర్వాత ఇక్కడ చంద్రబాబు నాయుడు మళ్లీ ఎంట్రీ ఇచ్చారని, ఇది పొలిటికల్ గేమ్ అని అన్నారు. బీజేపీ ఆలోచన అంతా కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ మీదనే ఉంటుందని తెలిపారు. ఈ మూడు రాష్ట్రాల ఎంపీల సంఖ్యతోనే బీజేపీ అధికారం చేపట్టిందని చెప్పారు. వాళ్ల ఆలోచన ప్రకారం ఆంధ్రలో చంద్రబాబుకి అన్ని సీట్లు రాకపోయి ఉంటే ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేదని తెలిపారు. పవన్ కల్యాణ్ బీజేపీ డైరెక్షన్నే ఫాలో అవుతున్నారని ఆరోపించారు. బీజేపీ, పవన్ దోస్తీ అనేది నాలుగు స్తంబాల ఆట అని చెప్పారు. ఏపీలో బీజేపీకి 3, జనసేనకు 2, టీడీపీకి 16 ఎంపీ సీట్లు వచ్చాయంటే పక్కా వ్యూహాత్మకంగా బీజేపీ ముందుకు వెళ్లిందని చెప్పారు. కాంగ్రెస్ లేకుండా చేస్తున్నారని అన్నారు. బీజేపీ చేతిలో చంద్రబాబు ఒక పావు అని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత అపరిష్కృత అంశాల పేరిట తెలంగాణలో చంద్రబాబు ఎంటర్ అయ్యారని తెలిపారు. ఏపీలో వేసిన పొలిటికల్ గేమ్ తెలంగాణలోనూ మొదలు పెట్టాలని చూస్తున్నారని చెప్పారు. బీజేపీ ఎన్ని వ్యూహాలు రచించినా కాంగ్రెస్ కార్యకర్తల శక్తిని చంపలేరని అన్నారు. ఈడీ, సీబీఐ వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.

# చంద్రబాబు రహస్య అజెండా ఇదే



**విశ్వంభర, హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సీఎం చంద్రబాబు, సీఎం రేవంత్ రెడ్డి భేటీని ఉద్దేశించి విజయశాంతి ఎక్స్ లో ఆసక్తికర పోస్ట్ చేశారు. "ఉభయ తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి, తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏపీ సీఎం చంద్రబాబు హైదరాబాద్ కు వచ్చారని అందరూ భావించారు. కానీ, తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలకంటే తెలుగుదేశం పార్టీ ప్రయోజనాలే చంద్రబాబు రహస్య అజెండాగా ఉన్నాయేమో అన్న అనుమానం కలుగుతోంది. తెలంగాణలో మళ్లీ తెలుగుదేశం పార్టీ విస్తరిస్తుందని చంద్రబాబు చేసిన ప్రకటనే ఇందుకు ఉదాహరణ. తెలుగుదేశం పార్టీ తన కూటమి భాగస్వామి అయిన బీజేపీతో కలిసి తెలంగాణలో బలపడటానికి కుట్రలు చేసే ప్రయత్నం చేస్తే టీడీపీతో పాటు బీజేపీ కూడా ఇక్కడ మునిగి గల్లంతయ్యే అవకాశాలు ఉన్నాయి. తిరిగి తెలంగాణవాదులు, ఉద్యమకారులు పోరాట ప్రస్థానానికి కదలటం నిశ్చయమైన భవిష్యత్ వాస్తవం" అని విజయశాంతి ట్వీట్ చేశారు. అసలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన బాగుందని విస్పష్టంగా ప్రకటించిన చంద్రబాబుకి.. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీని తిరిగి బలపరుస్తాం అని అనాల్సిన అవసరం ఏమున్నది? వారి కూటమి పార్టీ బీజేపీకి కూడా తెలంగాణలో కాంగ్రెస్ పరిపాలన బాగుంది, మీ నాయకులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయాల్సిన అవసరం లేదని చెప్పటం తప్పక సమంజసంగా ఉంటుంది" అని ట్వీట్ చేశారు విజయశాంతి.



# ట్రామా కేర్ సెంటర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**విశ్వంభర, నల్గొండ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్ప విషయమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద ఏడీపీ సంస్థ ద్వారా సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ట్రామా కేర్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించేందుకు ఏడీపీ సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. అలాంటి సమయంలో వారికి తక్షణ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హాస్పిటక్‌కు పంపించేందుకు ముందుగా ట్రామా కేర్ సెంటర్‌లో చికిత్స అందించేలా ఎకరం స్థలంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల ఏడీపీ సంస్థను అభినందించారు. దీనిని త్వరితగతిన పూర్తి చేసి సెప్టెంబర్ 7న ట్రామా కేర్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఏడీపీ సంస్థను కోరారు. ప్రభుత్వం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**విశ్వంభర, మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్, హుస్సేన్ నగర్, రాఘవపేట్, నడికుడ, మొగిలిపేట్, ఓబులాపూర్, సంగే , శ్రీరాంపూర్, దామరాజ్ పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి వెంకట్రావుపేట్, రేగుంట, సాతారం, గుండంపల్లి, ఫ్యాక్టరీ చిట్టాపూర్, సిర్పూర్, కుస్తాపూర్, రత్నాపూర్ మొత్తం రూ.6,307,308 విలువ గల 63 కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ జడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, దేవా మల్లన్న, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సాల్మన్ రాజుపై చర్యలు తీసుకోవాలి

### జోనల్ కమిషనర్‌కు ఎస్ఎఫ్ఏల వినతి



**విశ్వంభర, కూకట్‌పల్లి :** విధి నిర్వహణలో తమను వేధింపులకు గురి చేస్తున్న మెడికల్ ఆఫీసర్ సాల్మన్ రాజుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌కు ఎస్ఎఫ్ఏలు వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ తమను వేధిస్తున్నాడని, ఈ నెలలో 4వ తారీకున డిప్యూటీ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో జోన్ మీటింగ్ నిర్వహించారని ఆ మీటింగ్‌లో కార్మికులకు ఇవ్వాల్సిన సామాగ్రి తగినన్ని ఇవ్వకుండా సగం తోనే సరిపెడుతున్నారని డీసీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులను మనసులో పెట్టుకొని కక్ష సాధింపు చర్యగా మెడికల్ ఆఫీసర్, ఎస్ఎఫ్ఏలపై దుర్భాషలాడాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి తమకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఏలు కోరారు.

# విద్యార్థుల సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**విశ్వంభర, చింతపల్లి :** విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న డిండి మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌పై మరియు డిండి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై, గురుకుల పాఠశాలల సమస్యలు పట్టించుకోని ఆర్‌సీఓపై వెంటనే చర్యలు తీసుకొని, విద్యార్థులకు న్యాయం చేయాలని, నాణ్యమైన బియ్యన్ని సరఫరా చేయాలని సోమవారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులతో, సిబ్బందితో నిత్యం అసభ్య పదజాలతో దూషిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని కళాశాలలో గ్రూపులను ప్రోత్సహిస్తూ విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిస్తూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 మంది విద్యార్థులు ఫెయిల్ కావడానికి ప్రిన్సిపాలే ప్రధాన కారణమన్నారు. నిధుల దుర్వినియోగం చేస్తూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ప్రత్యేకంగా కొన్ని ఫీజులు పెట్టి వసూలు చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్నారని, అవినీతి అక్రమలపై ప్రశ్నించిన విద్యార్థులను సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌ను విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే సస్పెండ్ చేయాలని పాఠశాల నిధులపై విద్యార్థుల ఫలితాలపై సమగ్ర విచారణ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాదేపాక సూర్యతేజ, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ శంశోద్దీన్, అన్నేపాక అనిల్, బొల్లెద్దు శ్రీరామ్, వినయ్ పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి 4 లక్షలు అందజేత

**విశ్వంభర, దోమ :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన బుసని బాల్ రాజ్ గత కొన్ని నెలల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. దీంతో ఐనాపూర్ గ్రామవాసి భాస్కర్ గౌడ్ తోపాటు పలువురు బాలరాజు మృతదేహాన్ని తీసుకువెళ్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అతని మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి పోస్టుమార్టం చేయించారు. ఆ విషయాన్ని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి భాస్కర్ గౌడ్ తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సోమవారం దోమ మండల కేంద్రంలో మృతుడు బాల్ రాజ్ భార్య బుసని సువర్ణ కు రూ.4 లక్షల చెక్కును అందజేశారు. ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ భాస్కర్ గౌడ్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, ఆశన్న గౌడ్, శాంతు కుమార్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్‌పై సమీక్షా సమావేశం

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయంలో సోమవారం వన మహోత్సవం, శానిటేషన్ పై పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎండీ నీరంజన్ వలీ మాట్లాడుతూ.. వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు పెట్టడానికి సమయం దగ్గరలో ఉన్నందున గుంతలు త్వరగా పూర్తిచేయాలని, గ్రామాల్లో పండ్ల తోటలు పెట్టుకునే రైతుల వివరాలు సేకరించి ఏస్టీమేషన్స్ వేయించి పనులు ప్రారంభించాలన్నారు. ఈ వర్షాకాలంలో గ్రామాల్లో పిచ్చి మొక్కలు పెరగడంతో దోమలు వస్తాయని వాటి వల్ల సీజన్లో వైరల్ ఫీవర్ వస్తుంటాయి అందువలన గ్రామాల్లో శానిటేషన్ వర్క్ ఎప్పటికప్పుడు క్లీన్‌గా చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ జులూరు పద్మావతి, ఏపీఓ బోడిగే రమేష్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం

**విశ్వంభర, షాద్‌నగర్ :** సోమవారం శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈ నెల 12 వ తేదీన జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురించి తగు సూచలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందెబాబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రుణమాఫీ ఒంటెద్దు పోరాటం

ఆగస్ట్ 15 లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఖచ్చితంగా కూచున్నాడు సీఎం రేవంత్ రెడ్డి. ఆరునూరైనా ఈ కార్యక్రమం జరగాలని .. ఇది నా ఛాలెంజ్ అని చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేయడంతో ఇప్పుడు ప్రభుత్వం నెత్తి పట్టుకున్నది. ఫైనాన్స్ కమీషన్ రూల్స్, రిజర్వ్ బ్యాంక్ రూల్స్ ఏదీ కూడా రేవంత్ రెడ్డి గారికి అవసరం లేదు. ఇందుకోసం ఖర్చు అయ్యే దాదాపు 31 వేల కోట్లు రుణమాఫీ కింద ఇవ్వాల్సిందే అనేది సీఎం గారి ఛాలెంజ్. గతంలో కేసీఆర్ రైతులకు లక్ష రుణ మాఫీ చేస్తానని చెప్పి చెయ్యి కాల్చున్నాడు. ఆయనకు అయన అవమానంగా ఫీలయ్యి ఈ రుణ భారాన్ని నాలుగైదు విడతలుగా మాఫీ చేయడానికి సుమారు రెండేళ్లు పట్టింది. ఇవన్నీ దేశ ఆర్థిక పరిస్థితిని దిగజార్చే వాగ్దానాలు. నిజానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లేని వాగ్దానాన్ని రేవంత్ రెడ్డి చేసి ప్రస్తుతం ఇరుకున పడ్డాడు.



రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేయడాన్ని ఆర్బీఐ గవర్నర్ రఘురామ రాజన్, ఉర్జిత్ పటేల్ తీవ్రంగా వ్యతిరేకించారు. పరిస్థితిని కేంద్రానికి స్పష్టంగా చెప్పారు. వేలకోట్లను ఒక్క సంతకంతో మాఫీ చేస్తే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని స్పష్టం చేశారు. జాతీయ బ్యాంకులపై స్థానిక నాయకుల పెత్తనం ఉండకూడని ఆర్బీఐ రూల్స్ కూడా ఉన్నాయి. 1987లో దేవీలాల్ హరియాణా ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 10 వేల రూపాయల రుణ మాఫీ చేసినపుడు 227 కోట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడింది. ఆ రోజుల్లో రాష్ట్రానికి ఇది పెద్ద సొమ్ము. 198990 ల మధ్య దేవీలాల్ డిప్యూటీ ప్రధానిగా చేసిన కాలంలో దేశం మొత్తం మీద 10 వేలలోపు రుణ మాఫీ చేసినపుడు వందల కోట్ల భారం కేంద్ర ప్రభుత్వంపై పడింది. ఆర్థికవేత్తలు ఈ సమస్యను ఇక్కడితో ముగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతూనేవున్నప్పటికీ ఒంటెద్దు పోకడగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పోతున్నప్పుడు ఆ భారం నుంచి తప్పించుకోవడం భవిష్యత్తులో సాధ్యం కాదు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా లేదు కాబట్టి ఈ పెను భారాన్ని తెలంగాణ ప్రభుత్వం మోయక తప్పదు. ఆర్థిక వేత్తలు, ఫైనాన్స్ కమీషన్, నీతి ఆయోగ్ కూడా నిజాన్ని గ్రహించి రైతులకు రుణమాఫీ కాకుండా రైతులకు పెట్టుబడి సహాయం చేయాలని సూచించాయి. కేసీఆర్ రైతుబంధు పథకం కూడా అలాంటిదే. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలు కూడా రైతుబంధు పథకాన్ని వివిధ పేర్లతో అమలు చేస్తున్నాయి. ఎకరాల మీద పరిమితి లేకపోవడంతో పెద్ద పెద్ద భూస్వాములు కూడా రైతుబంధు పథకాన్ని పొందడంతో తెలంగాణలో ఈ పథకం అభాసు పాలయింది. రేవంత్ రెడ్డి రెండు లక్షల రైతు రుణమాఫీకి నిధులు ఎలా సమకూర్చుకోవాలనే విషయమై పలు సార్లు జరిగిన సమావేశాల్లో కూడా స్పష్టత రాలేదు. బ్యాంకర్లు కూడా ఏమీ గ్యారంటీ ఇవ్వలేదు. ఇక మిగిలింది ల్యాండ్ మార్ట్ గేజ్ లేదంటే ప్రభుత్వ భూములను డైరెక్ట్ గా అమ్మడం చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దె నెక్కిన కొద్ది రోజుల్లోనే అసెంబ్లీల ప్రకటించిన శ్వేతపత్రంలో పోయిన ప్రభుత్వం గత పదేళ్లలో 6. 71 లక్షల కోట్ల అప్పు చేసారని కుండ బద్దలు కొట్టి చెప్పారు. కానీ ఈ ప్రభుత్వంలో ఇప్పటికే 30 వేల కోట్లు గత ఆరు నెలల్లో అప్పులు తెచ్చి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇక ప్రస్తుత రైతు రుణమాఫీకి 31 వేల కోట్లు ఎలా సమకూరుస్తారు.. ఈ అప్పులన్నీ ఎలా తీరుస్తారు అనే విషయమై కూడా ప్రజల్లో సందేహాలున్నాయి. ఇన్ని కష్టాలు పడి రైతులకు రుణమాఫీ చేయడానికన్నా ఆ డబ్బులే రైతుకు పెట్టుబడి సహాయం కింద అందిస్తే అధిక ఉత్పత్తితో పాటుగా తీసుకున్న బ్యాంకుల్లో తీసుకున్న రుణం కూడా తీర్చుకునేవాడు రైతన్న.

సున్నా వడ్డీ కింద లక్షల్లో మహిళలకు ఇస్తున్న రుణాలు కూడా ఇలాంటివే. గృహజ్యోతి పథకం, సబ్సిడీ పై సిలిండర్ల ఉచిత పంపిణీ కూడా ఈ కోవలోకే చెందింది. మనిషి కొనుగోలు శక్తి పెరిగినప్పుడు ఇలాంటి ఉచిత పథకాలను ప్రభుత్వం తగ్గించుకోవాలి. నిజానికి ఇలాంటి పథకాలు ప్రజలు ఎప్పుడూ కోరుకోరు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని చాలామంది మహిళలే వ్యతిరేకిస్తున్నారు. మహిళల్లో కార్పొరేట్ ఎంప్లాయిస్ ఉంటారు. టీచర్లు ఉంటారు. ప్రభుత్వ ఉద్యోగులుంటారు. ధనువంతులైన మహిళలు ఉంటారు. నిజానికి వీరికి ఉచిత బస్ అవసరం లేదు.. ఇందువలన కోట్లాది రూపాయలను ఆర్టీసీ కోల్పోవలసి వస్తుంది. పేదవారికి, వృద్ధులకు ఉచిత ప్రయాణం అవసరం. దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవలస్థను నిర్వీర్యం చేసేఇలాంటి పథకాల వలన రేపు శ్రీలంక పాకిస్తాన్ లాంటి పరిస్థితి వస్తే ఒక రొట్టెముక్క కోసం ప్రజలు కొట్టుకునే పరిస్థితి రాకూడదు. ఒక ప్రభుత్వాన్ని పడగొట్టి కొత్తగా వచ్చిన ప్రభుత్వం గతంలో లేని కొత్త పథకాలను ఆదర్శంగా ప్రవేశపెట్టే విధి విధానాలను అమలు చేయాలి. నాయకులం మేము ఇవాళ ఉంటాం.. రేపు పోతాం అని అనికుంటే రేపటిరోజు వచ్చే నాయకులమీద పెనుభారం పడుతుంది. అప్పుడు నిన్నటి రోజు ఏలిన నాయకులు కూడా అందరితోపాటుగా ఆహారం కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ ఉచిత పథకాలు మానుకొంటే దేశ ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది. ఒక స్విట్జర్ ల్యాండ్, ఇక ఐర్లాండ్, ఒక ఫిన్ ల్యాండ్ లాంటి దేశాల జాబితాలో మనం కూడా చేరే రోజు రావాలి.



- కన్నోజు మనోహరా చారి
79950 89083

# బోనం ఎత్తిన తెలంగాణ

మహానగరంలో మహంకాళికి బోనాలు
భాగ్యనగరంలో బల్కంపేట బోనాలు
బోనమెత్తిన భాగ్యనగరం
ఆషాడంలో హైదరాబాదులో బోనాలు
డప్పులతోదరువు తో దండిగా పూజలు!!

సికింద్రాబాద్ లో శివసత్తులఆట పాటలు
పసుపు కుంకుమతో తల్లి కి పూజలు
గ్రామ గ్రామాన ఘనంగా బోనాలు
సాక పెట్టి సంతోషంగా ఉండాలని కోరే భక్తులు
బైండ్ల ల్లో ఆటపాటలు!!

తల్లికి పల్లె పల్లెనా పట్నాలు
సబ్బండ వర్గాలు జరుపుకునే పండుగ
పోతరాజుల కొరడాలు
తీన్మార్ దరువుల గనాలు
మహంకాళి బోనాలు!!



రచన
దేవులపల్లి రమేశ్
నంగునూర్,
సిద్దిపేట జిల్లా
9963701294

# విశ్వవిద్యాలయాలు విశ్వసనీయత!

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, నాడు నూతనంగా ఏర్పడిన టీఆర్ ఎస్ ప్రభుత్వ పెద్దలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ హైదరాబాద్ ప్రపంచం లోనే ఎడ్యుకేషనల్ హబ్ చేస్తానని హామీనిచ్చారు. హబ్ సంగతి దేవుడెరుగు... యావత్ విద్యా వ్యవస్థను గబ్బు గబ్బు చేశారంటే అతిశయోక్తి కాదు. విశ్వవిద్యాల యాలు... తీవ్రంగా విధ్వంసానికి గురయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యకు త లమానికం ఉస్మానియా యూనివర్సిటీ. మన సమాజానికి ఎంతో మంది మేధావులు, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలను అందించడంలో కీలక భూమిక పోషిస్తోంది. అటువంటి యూనివర్సిటీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన కునారిల్లుతుంది. ఓయూను విద్యా, పరిశోధన రంగాల్లో మేటిగా నిలపడం పాలన వ్యవస్థను గాడిలో పెట్టడం వలన ఓయూ పునర్వైభవం దిశగా దూసుకెళ్తుంది అని ఇటీవల ఒక పత్రికలో వీసీ వ్యాసం రాసారు. ఇందులోని అంశాలు ఒకటి అర మినహా అన్ని అసత్యాలు, అర్ధ సత్యాలతో కూడుకున్నవి. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన సుమారు నాలుగు సంవత్సరాలుగా అందుకు భిన్నంగా పాలన సాగించారు. వర్సిటీలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా తన సొంత ఎజెండా అమలు చేయడానికి అధికారాన్ని అడ్డు పెట్టుకున్నారు. విద్యార్థులకు ఏనాడు తరగతి గదిలో పాఠాలు బోధించలేదు. విద్యార్థుల ఫీజులు భారీగా పెంచారు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు, పరిశోధనలు కుంటుపడేలా చేశారు. పరిశోదన విద్యార్థులకు ఫెలోషిప్లు లేవు. పరిశోధనలకు కాల పరిమితి విధించి విద్యార్థుల అడ్మిషన్లు రద్దు చేయడం. ఒక రకంగా వర్సిటీని నిర్వీర్యం చేశారు. తిరిగి మళ్లీ ఆయనే వర్సిటీ పునర్ వైభవం అంటూ రాతలు రాశారు. కానీ ఇంతకు ముందు వీసీలు అలా కాకుండా మొదట అవర్లోనే క్లాస్ రూములో విద్యార్థులకు పాఠం బోధించి ఆ తరువాత పాలన వ్యవహారాలలో నిమగ్నమయ్యేవారు. ఆ విధంగా తన తోటి ఆచార్యలకు కూడా మార్గదర్శకంగా నిలిచేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవు. ఇక విశ్వవిద్యాలయ చదువుల పరమార్థమేమిటి? ఈ ప్రశ్నకు మహాత్మా గాంధీ ఓసారి సమాధానమిచ్చారు. యువతను నిజమైన ప్రజా సేవకులుగా, మాతృ భూమికోసం జీవితాలను ధారబోసే దేశభక్తులుగా మలచడమే యూనివర్సిటీ విద్య లక్ష్యం కావాలని మహాత్ముడు ఆశించారు. సమాజాభివృద్ధికి సాధనాలైన విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వాలు పెత్తనం చేయకూడదని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బలంగా వాదించారు. సామాజిక విలువలు కలిగిన సమర్థులకే యూనివర్సిటీల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని బాబాసాహెబ్ సూచించారు. చేతిలో ఏదో ఒక డిగ్రీ ఉన్నంత మాత్రాన ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎవరూ నెగ్గుకు రాలేరు. చదువుకు తగిన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం కలిగినవారే ఉద్యోగాల వేటలో విజేతలు కాగలరు. నవతరాన్ని ఆ విధంగా సానపట్టేందుకు విద్యాబోధనలో అత్యాధునిక విధానాలను అనుసరించడం అత్యవసరమున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇటీవలి వ్యాఖ్యలు అక్షరసత్యాలు. రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థలను అధునాతన విజ్ఞాన కేంద్రాలుగా మలుస్తామని, నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించనున్నామని రేవంత్ ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలు సత్వరం వాస్తవ రూపం దాలిస్తే మూస చదువులతో ఉపాధి అన్వేషణలో నీరసించిపోతున్న యువతీయువకులెందరో నవసామర్థ్యాలను ఒడిసిపట్టుకోగల వీలుంటుంది. పరిశ్రమల అవస రాలు, యువత నైపుణ్యాల నడుమ అంతరాలను గుర్తించేందుకు ఏపీ నూతన ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్'కు సిద్ధమవుతోంది. నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాల్లో రాణించే విధంగా భావితరాన్ని తీర్చిదిద్దేందుకు నైపుణ్య గణన అక్కరకొస్తుంది. ఇండియా జనాభాలో 65 శాతం 35 ఏళ్ల లోపువారే! యువ భారతాన్ని నిపుణ మానవ వనరులుగా మలచడంలో అలవిమాలిన అలక్ష్యం రాజ్యమేలుతోంది. ఫలితంగా దాదాపు 80 శాతం ఇంజినీరింగ్ పట్టభద్రుల్లో కొలువులకు కీలకమైన సామర్థ్యాలు కొరవడుతున్నాయి. అన్ని విభాగాల విద్యార్థుల్లోనూ నైపుణ్యాల లేమి ఆందోళనకర స్థాయికి చేరింది. భారతీయ నిరుద్యోగుల్లో 83 శాతం యువతేనన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇటీవలి నివేదిక విద్యాబోధన, నైపుణ్య శిక్షణల్లో తక్షణ దిద్దుబాటు చర్యల ఆవశ్యకతను చాటిచెప్పింది. దేశ పురోగతికి చోదకశక్తులయ్యేలా నవ నైపుణ్యాల్లో యువతను రాటు తేల్చడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాథమిక కర్తవ్యం!

నీళ్లు నిధులు నియామకాలు అన్న గత పాలకులు 10 సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం టీఆర్ఎస్( ప్రస్తుతం బీఆర్ఎస్) విద్యార్థుల భవిష్యత్తును మన జాతి నిర్మాతల ఆశలూ ఆశయాలను బురదలోకి తొక్కేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలను బిఆర్ఎస్ కార్యాలయాలుగా మార్చేశారు. భావి భారత ప్రగతికి పునాదిరాళ్లు కావాల్సిన ఉన్నత విద్యాసంస్థలను తన భజనపరులకు ఇచ్చేసిండు. బిఆర్ఎస్ కార్యకర్తల వంటివారిని ఉప కులపతులుగా నియమించి, తెలంగాణలో ఉన్నతవిద్యకు ఉరితాళ్లు బిగించారు. విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలను పాతాళానికి దిగజారేలాగా చంద్రశేఖర రావు సర్కారు వల్ల ప్రధానంగా నష్టపోయింది. పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులే. బిఆర్ఎస్ ఏలుబడిలో తెలంగాణలో యూనివర్సిటీలు ఎంతగా పతనమయ్యాయంటే గవర్నమెంట్ కాలేజీలు, యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు రోజురోజుకూదిగజారిపోయాయి.

రాష్ట్రానికే తలమానికంగా నిలిచే ఉస్మానియా యూనివర్సిటీలోనూ మెరుగైన విద్య అందడం లేదు. నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) కింద కేంద్ర ఉన్నత విద్యాశాఖ గత ఏడాదికి సంబంధించి విడుదల చేసిన ర్యాంకుల్లో ఓయూ 64వ స్థానానికి పడిపోయింది. నిరుటితో పోలిస్తే 18 స్థానాలు దిగజారింది. ఓవరాల్ కేటగిరిలో టాప్ 100లో తెలంగాణ నుంచి నాలుగు విద్యా సంస్థలే చోటు దక్కించుకున్నాయి. ఐఐటీ హెచ్ 14వ స్థానంలో, హెచ్సీయూ 20వ స్థానంలో నిలిచాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ 53, ఉస్మానియా యూనివర్సిటీ 64 స్థానాల్లో నిలిచాయి. ప్రభుత్వం సరిపడా నిధులివ్వకపోవడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.



## వీసీల్లేక ఆగమైతున్నయ్

**రాష్ట్రంలోని 11 యూనివర్సిటీలకు... 11 వర్సిటీల్లో వైస్ చాన్స్ లర్లు లేరు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఆర్జీయూకేటీ(బాసర ట్రిపుల్ఎటీ)కి వీసీనే పెట్టలేదు. కరీంనగర్లోని శాతవాహన వర్సిటీకి ఆరేండ్లుగా వీసీలేరు. జేఎన్ఏఎఫ్ ఏయూకు ఏడాదికి పైగా, మిగిలిన వర్సిటీలకు రెండేండ్లుగా రెగ్యులర్ వీసీలు లేరు, అన్నింటికీ ఇన్చార్జిలుగా సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్లు కొనసాగుతున్నారు. తమ తమ డిపార్ట్మెంట్ల పనులతో వారు బిజీగా ఉంటుండటంతో, వర్సిటీలను ఎవ్వరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండేండ్ల కిందనే వీసీల నియామకం కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంట్లో ఆర్జీయూకేటీ, జేఎన్ఎఫ్ఎయూ మినహా మిగిలిన వర్సిటీలకు 984 అప్లికేషన్లు వచ్చాయి. మూడు నెలల కిందనే వీసీల సెర్చ్ కమిటీలు కూడా పూర్తయ్యాయి. కానీ ఇప్పటికీ కొత్త వీసీలు మాత్రం రాలేదు. వీసీలు లేకపోవడంతో వర్సిటీల్లో పోస్టుల భర్తీ ప్రక్రియ ఆగిపోయింది. పాలనాపరమైన అనేక పనులు పెండింగ్లో పడ్డాయి. అన్ని వర్సిటీలకు ఐఏఎస్ఆఫీసర్లు ఇన్చార్జ్ వీసీలుగా ఉండటంతో, బడ్జెట్ కేటాయింపులపై సర్కారుపై ఒత్తిడి తీసుకురాలేదు. ప్రభుత్వాన్ని గట్టిగా అడగలేకపోయారు.దీంతో వర్సిటీల అభివృద్ధికి పైసా రాలేదు.**

తెలంగాణ రాష్ట్రంలో 15 స్టేట్ యూనివర్సిటీలు ఉండగా వాటిలో ఆరు కన్వెన్షనల్ (సంప్రదాయ) వర్సిటీలు, 9 స్పెషలైజ్డ్ వర్సిటీలు. వీటిలో 11 వర్సిటీలు విద్యా శాఖ పరిధిలో కొనసాగుతుండగా, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ రెండు, హెల్త్, వెటర్నరీ డిపార్ట్మెంట్ల కింద ఒక్కొక్కటి పనిచేస్తున్నాయి. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కింద కొనసాగుతున్న 11 వర్సిటీల్లోనూ వీసీ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. అన్ని వర్సిటీలకూ ఇన్చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్ కొనసాగుతున్నారు. దీంతో పాలనా పరమైన నిర్ణయాలు తీసుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత యూనివర్సిటీలన్నీ బాగుపడుతాయని అంతా భావించారు. కానీ స్వరాష్ట్రంలోనే వర్సిటీలు ఎక్కువ వివక్షకు గురవుతున్నాయి. ఉద్యమ కేంద్రాలుగా ఉన్న వర్సిటీల్లోకి అడుగుపెట్టేందుకు పాలకులంతా భయపడుతున్నారు. సీఎం కేసీఆర్ కూడా ఇదే కోవలోకి వస్తారు. ఘన చరిత్ర కలిగిన ఓయూ ఉత్సవాలకూ నామమాత్రంగా నిధులు కేటాయించడమే కాక, వాటికి కూడా అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. అది కూడా రాష్ట్రపతి రావ డంతోనే వచ్చారనే వాదనలూ ఉన్నాయి. ఉద్యమ సమయంలో 2014 ఎన్నికల సమయంలో యూనివర్సిటీలను బ్రహ్మాండంగా మారుస్తానని సీఎం కేసీఆర్ చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

**ఖాళీలే ఖాళీలు...**

యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లు లేక పరిశోధనలన్నీ అటకెక్కాయి. చారిత్రక ఓయూలోనూ పదుల సంఖ్యలో డిపార్ట్మెంట్లకు ప్రొఫెసర్లు లేకపోవడం బాధాకరం. తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా వర్సిటీల్లో రిక్రూట్మెంట్ చేయలేదు. ఇటీవల విద్యాశాఖ ప్రకటించిన లెక్కల ప్రకారం 11 వర్సిటీల్లో మొత్తం 2,837 సాంక్షన్డ్ పోస్టులుండగా, వాటిలో 968 మంది టీచింగ్ స్టాఫ్ మాత్రమే పనిచేస్తున్నారు. అంటే మిగిలిన 1,869 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. మొత్తం 395 ప్రొఫెసర్ల పోస్టులుంటే, దాంట్లో 238 ఖాళీలే. కొత్త యూనివర్సిటీ లు. పాత వర్సిటీలు అనే తేడా లేకుండా అన్నింటిలోనూ ఖాళీలే దర్శనమిస్తున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 1,061 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతిచ్చింది. కానీ వివిధ కారణాలతో ఇప్పటికీ ఆ పోస్టులను భర్తీ చేయలేదు. రెగ్యులర్ వీసీలు లేకపోవడమూ భర్తీకిఓ ఆటంకంగా మారింది. అయితే శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు, ఆర్జీయూకేటీ, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, పొట్టిశ్రీరాములు తెలుగు వర్సిటీ తదితర ఆరు యూనివర్సిటీల్లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నియమితుడైన ఒక్క ప్రొఫెసర్ కూడా లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. శాతవాహన, ఆర్జీయూకేటీ, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీల్లో డైరెక్టర్ రిక్రూట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఓయూలో 54 డిపార్ట్మెంట్లుంటే, 12 డిపార్ట్మెంట్లలో ప్రొఫెసర్లే లేరు. ఆరేడు డిపార్ట్మెంట్లలో ఒక్క రెగ్యులర్ ఎంప్లాయీ కూడా లేదు. దీంతో పలు ఫారిన్ కోర్సుల్లో స్టూడెంట్లు అడ్మిషన్లు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు.

## ఐదు ప్రైవేటు వర్సిటీలకు పర్మిషన్

202021 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో కొత్తగా ఐదు ప్రైవేటు యూనివర్సిటీలు ఏర్పా టయ్యాయి. దీంట్లో మూడు టీఆర్ఎస్ లీడర్లవే.గత కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, టీఆర్ఎస్ లీడర్ వరదారెడ్డికి ఒక్కో వర్సిటీ ఉన్నది. వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వం అనేక మినహాయింపులు ఇచ్చింది. అసలు ఈ వర్సిటీల్లో రిజర్వేషన్లు ఉండవు. ఫీజులు వారి ఇష్ట ప్రకారమే నిర్ణయించుకోవచ్చు. మాజీ మంత్రి మల్లారెడ్డి ముందుగా మహిళా యూనివర్సిటీ అని పర్మిషన్తీసుకుని, మళ్లీ జనరల్ వర్సిటీకి మార్చుకున్నారు.

ప్రైవేటు యూనివర్సిటీల్లో 25 శాతం సీట్లు లోకల్ స్టూడెంటులకు ఇస్తామని యాక్ట్ లో తెలిపారు. ఇదిచూసి చాలామంది తెలంగాణ వాళ్లకు కొన్నైనాసీట్లు వస్తాయని ఆశపడ్డారు. కానీ తెలంగాణలోరెండేండ్లు చదివినా. ఉన్నా లోకల్ గానే పరిగణిస్తామని ప్రకటించారు. స్టూడెంట్ల పేరెంట్స్ ఎక్కడివారైనా, వారు ఇక్కడ రెండేండ్లు పనిచేసినా వారికీ ఈ లోకల్ కోటా వర్తిస్తుంది. ఇది పూర్తిగా మేనేజ్ మెంట్ల లబ్ధికోసం చేసిందే. అసలు ప్రైవేటు వర్సిటీ లే వద్దని స్టూడెంట్ల యూనియన్లు, విద్యావేత్తలు ఆందోళనలు చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ విశ్వ విద్యాలయాల్లో సుమారు 1869 పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేసీఆర్ హయాంలో అన్ని విధాలుగా భ్రష్టు పట్టిన విశ్వవిద్యాలయాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళించాలన్నది విద్యార్థులూ విద్యావేత్తల ఆకాంక్ష. ఆ శస్త్రచికిత్సను రేవంత్ రెడ్డి (కాంగ్రెస్) సర్కారు వీలైనంత వేగంగా ఆరంభిస్తేనే తెలంగాణ ఉన్నత విద్య మళ్ళీ వెలుగులీనగలదు అని మేధావులు రచయితలు విద్యావంతులు ఆకాంక్షిస్తున్నారు అనేది నగ్నసత్యం. లేనియెడల గత పాలకుల పట్టిన గతే వీరి కూడా వర్తిస్తుందని గుర్తెరగాలి.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్ సత్తా పార్టీ,
రాష్ట్ర అధ్యక్షుడు
ఫోన్ :9550844433

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి



## ఎస్పీ కిరణ్ ఖరే

**విశ్వంభర, భూపాలపల్లి :** ప్రజలకు సత్వర న్యాయం అందేలా పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 19 పిటిషన్లు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచు కుంటూ బాధితులకు సత్వర న్యాయం అందిం చే విధంగా చూడాలని సూచించారు. ప్రజా దివాస్ ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో రిపోర్ట్ అందించాలని ఎస్పి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

# లక్ష్మీ నరసింహాచార్యులకి జ్యోతిష్య రత్న అవార్డు



**విశ్వంభర, నారాయణపూర్ :** విశ్వ జ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కొండోజు లక్ష్మీనరసింహాచార్యులకి ఆదివారం రాత్రి హైదరాబాదులో జ్యోతిష్య రత్న అవార్డును అందజేశారు. అవార్డును అందజేసిన వారిలో ప్రముఖ జ్యోతిష్యులు దైవజ్ఞ శర్మ, వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ కుమార్ శర్మ, శృంగేరి శంకర మఠం మహాలక్ష్మి ఆలయ పిఠాపురం ధర్మాధికారి ఇంద్రగంటి వెంకట గోపాలకృష్ణశర్మ అవార్డు మెమోటో అందజేసి సన్మానం చేశారు.

# అంతరాష్ట్ర వంతెన వద్ద పోలీసుల చెకింగ్



**విశ్వంభర, భూపాలపల్లి :** జిల్లాలోని కాళేశ్వరంలో అంతర్ రాష్ట్ర వంతెన వద్ద స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. తాగి వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా విధించారు. గత కొన్ని రోజులుగా కాలేశ్వరంలో దొంగతనాలు అధికంగా జరుగుతుండటంతో పోలీసులు రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ తనిఖీల్లో స్థానిక ఎస్సై చక్రపాణి, ఏ ఎస్ ఐ రాజేశం, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.




# డ్రైవర్‌కు ఫిట్స్.. పొదల్లోకి దూసుకెళ్లిన బస్సు

**విశ్వంభర, సూర్యాపేట :** సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామం వద్దగల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న సాయి కృష్ణ ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో బస్సు ఒక్కసారిగా చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెనుప్రమాదం తప్పడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు.



# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

## భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

**విశ్వంభర, భూపాలపల్లి :** ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వ తేదీ వరకు పంపాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఔత్సాహికులకు చక్కటి వేదికగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. వివరాలను 9100678543 నంబర్‌కు వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 వరకు ఉందని, అందుకున్న దరఖాస్తుల నుంచి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, డిపిఓ నారాయణరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవనాధికారి సంజీవరావు, సీపీఓ శామ్యూల్, సంక్షేమ అధికారి అవంతి, పీఆర్ఈఈ దిలీప్ ఈడియం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**విశ్వంభర, భూపాలపల్లి :** జవాబుదారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 68 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో నోడల్ అధికారులను నియమించుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించబడిన అంశాలపై సమీక్ష నిర్వహిస్తామని, వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించబడినవి సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీసీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండంపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్



**విశ్వంభర, భూపాలపల్లి :** సింగరేణి ఓసీ త్రీ భూ నిర్వాసిత గ్రామమైన ఘణపురం మండలంలోని ధర్మరావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని కొండపల్లి గ్రామాన్ని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఓపెన్ కాస్ట్ -03 ద్వారా దుమ్ము ధూళి, బొగ్గు మండడం వల్ల వచ్చే కాలుష్యంతో వ్యాధులు బారిన పడుతున్నామని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ -03 విస్తరణలో.. భూములు, ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసిత కొండపల్లి గ్రామస్తులకు న్యాయం చేస్తామని అన్నారు. గ్రామస్తులకు పునరావాసం కల్పిస్తామని న్యాయమైన ప్యాకేజీ అందిస్తామని గ్రామాన్ని తరలిస్తామన్నారు. పునరావాసం కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేస్తామని, గ్రామస్తులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్ లాల్, ఇంచార్జ్ తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**విశ్వంభర, భూపాలపల్లి :** నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎడతెరిపి లేకుండా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల నీటి ప్రవాహంతో పొంగిపొర్లే అవకాశం ఉందని, ప్రజలు పొంగిపొర్లుతున్న వాగులు దాటకుండా నియంత్రణ పాటించాలన్నారు. అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లు, వంగిన విద్యుత్ స్థంబాలు, వంగిన చెట్లుతో జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఏదైనా సహాయతకు సంబంధిత ఎంపీడీవో లేదా ఎమ్మార్వో కార్యాలయం లో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

## మెట్టు సాయి కుమార్ ముదిరాజ్



**విశ్వంభర, షాద్‌నగర్ :** పెండింగులో ఉన్న మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మెట్టు సాయి కుమార్ ముదిరాజ్ అన్నారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా మెట్టు సాయి కుమార్ ముదిరాజ్. సోమవారం ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ గా మెట్టు సాయి కుమార్ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఇందులో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలానికి చెందిన తుమ్మల గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో.. కార్పొరేషన్ చైర్మన్ గా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా చైర్మన్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ కార్యకర్తలకు రుణపడి ఉంటానని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. గతంలో అనేక రాకలైన సమస్యలు పరిష్కారం కాలేదు, సమస్యల పరిష్కరించడమే నా ఎజెండా అన్నారు. సామాన్య కార్యకర్త నుండి ఈ స్థాయికి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక అలా, సీనియర్ కాంగ్రెస్ నేతలు విహనుమంతరావు, ఫిరోజ్ ఖాన్ మరియు షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి గంగనమోని సత్తయ్య, మంకాల శ్రీశైలం, తుమ్మల గోపాల్, బుగ్గ శ్రవణ్, ప్రసాద్, వంశీ మరియు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# స్వర్ణగిరి దేవాలయాన్ని దర్శించుకున్న టీజేయూ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్‌రావు

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గల యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రాన్ని సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, జనతా టీవీ చైర్మన్ కప్పర ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా ఫస్యుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికాలతో సమావేశమైన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**విశ్వంభర, వలిగొండ :** భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ, పోచంపల్లి, బిబినగర్, భువనగిరి మండలాల్లో పలు గ్రామాలకు నూతన బస్సు సర్వీసులను ప్రారంబించాలని మరియు వివిధ గ్రామాలకు ప్రస్తుతం వున్న సర్వీసులను పొడగించి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆర్టీసీ అధికాలను కోరారు. ఈ సమావేశంలో ఉప్పల్, సికింద్రబాద్, చంగిచర్ల, హయత్ నగర్, కంటోన్మెంట్, దిల్ సుక్ నగర్, నల్లగొండ, యాదగిరిగుట్ట డిపో మేనేజర్లు పాల్గొన్నారు.




# ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

**విశ్వంభర, డిండి :** డిండి మండల పరిధిలోని ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న డాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు దిండి ఎస్సై రాజు వెల్లడించారు. ఎస్ఐ వివరాల ప్రకారం సోమవారం సాయంకాలం ఐదు గంటల సమయం లో చెరుకుపల్లి గేటు వద్ద ఇసుక అక్రమంగా తరలిస్లున్న రెండు ఇసుక ట్రాక్టర్లలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విశ్వంభర V3 NEWS



ఆమనగల్లులో..



# ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**విశ్వంభర, షాద్ నగర్/భూపాలపల్లి/కూకట్ పల్లి/ఆమనగల్లు/ఆత్మకూరు(ఎం)/నారాయణపురం :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలను రెండు తెలుగు రాష్ట్రల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గల్లో, మండలాల్లో వైఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. షాద్ నగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం అధ్యర్యంలో షాద్‌నగర్ ముఖ్య కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించే వారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొని యాడారు. షాద్‌నగర్ గవర్నమెంట్ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రేడ్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, చెన్నయ్య, ఎలాగనమోని యాదయ్య, డంగు శ్రీనివాస్, బాలరాజ్, బాబర్ ఖాన్, రఘు,శ్రీకాంత్ రెడ్డి,అందె మోహన్, రాయికల్ శ్రీనివాస్, కొమ్ము కృష్ణ, జమ్మద్ ఖాన్, విశ్వం,ఖాదర్ గోరి, ఇషాక్, శ్రీశైలం, నడికుడా రఘునాథ్ యాదవ్, మహబూబ్, అన్వార్, యాదయ్య, హైదర్ గోరి, జలాల్ గోరి పాల్గొన్నారు.

### కాళేశ్వరంలో...

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో యువజన కాంగ్రెస్ నాయకులు పెండ్యాల సంతోష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, ప్రచార కమిటీ అధ్యక్షులు షేకిల్, సీనియర్ నాయకులు సుంకరి సీతయ్య, రవి,యువజన కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లిలో...

కూకట్ పల్లి, కేపీహెచ్‌బి కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్‌లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్, పాల్గొని వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఆమనగల్లులో..

ఆమనగల్లు కడ్తాల్ మండల కేంద్రాల్లో వైఎస్ఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆమనగల్ కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అనిత విజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ గూడూరు శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు జగన్, బిచ్య నాయక్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయ, పులి కంటి మైసయ్య, కాలే మల్లయ్య, వస్పుల మానయ్య, జంతుక యాదయ్య, కృష్ణ నాయక్, ఖాదర్, ఎండి అలీమ్, సురేష్, మహేష్, నాజర్ మల్లేష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఆత్మకూరు(ఎం)లో...

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో వైఎస్ఆర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మరపురాని మహానేత వైఎస్ఆర్ అని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, పీఏసీఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, డైరక్టర్ ఎగ్గిడి యాదగిరి, బీసీ సెల్ మండల అద్యక్షులు కట్టెకోల హన్మంతు, తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరమ్ అద్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ మండల ఛైర్మెన్ ఎద్దు వెంకన్న, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మాజీ ఎంపిపి గుత్త ఉమా ప్రేమ్ చంథ్ ఆధ్వర్యంలో.. వైఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తూ ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం డీసీసీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నా యకులు జక్కిడి బాల్రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ, పాంగోత్ బాలునాయక్, అందే యాదయ్య, చిలుకూరి శ్రీనివాసులు, చిలువేరు శంకర్, ఉప్పల నాగరాజు, రత్తుపల్లి యాదయ్య, రేవనపల్లి గోపాల, చిలువేరు చిన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

### సరస్వతీ విద్యాలయంలో..

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు మరియు పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ.. వైఎస్ఆర్ చేసిన సేవలను తలుచుకుంటూ పిల్లలకు ఆయన యొక్క గొప్పతనం గురించి వివరించారు . కార్యక్రమంలో బూడిద శేఖర్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, సుధాకర్, విష్ణు, యాసిన్, లలిత, సంతోష, మహేశ్వరి, మాధవి, సంధ్య, ఆదర్శ, శైలజ, కృష్ణ వేణి, గంగా, మాధవి పాల్గొన్నారు .

కూకట్‌పల్లిలో...




షాద్ నగర్‌లో..



కాళేశ్వరంలో...



ఆత్మకూరు(ఎం)లో...



సరస్వతీ విద్యాలయంలో..



సంస్థాన్ నారాయణపురంలో..



# జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాద్యాశాఖ అధికారి రాజేందర్



**విశ్వంభర, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు 50% శాతం ఫిజు రాయితీని కల్పిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌కు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి రాయితీ కాపిని జర్నలిస్ట్ లకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మకు జిల్లాలోని జర్నలిస్ట్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు ఎడ్ల సంతోష్, పావుశెట్టి శ్రీనివాస్, బెల్లం తిరుపతి, తడుక సుధాకర్‌లు ఉన్నారు.

# ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నవరాత్రి మహోత్సవాలు

**విశ్వంభర, కొత్తపేట్ :** కుర్తాల పీఠం వారాహి సామెత ఆదిపరాశక్తి ప్రత్యంగిరా పరమేశ్వరి మందిరం రామకృష్ణ పురం, కొత్తపేట దేవాలయం నవరాత్రి మహోత్సవాలు ఘనంగా మొదలైనవి. అమ్మవారి దర్శించేందు వేలాదిగా ఉదయం నుంచి భక్తులు తరలివస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం అమ్మవారి అభిషేకం, లలితా సహస్రనామం, హనుమాన్ చాలీస తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలని టెంపుల్ బస్ స్టాప్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తదితరులు – విశ్వంభర, కూకట్‌పల్లి



# యాదాద్రి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్

### 3వ వార్షికోత్సవ వేడుకలు

**విశ్వంభర, హైదరాబాద్ :** యాదాద్రి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ 3వ వార్షికోత్సవ వేడుకలు ఇంజాపూర్‌లోని వీఎంఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రెండు సంవత్సరల పాటు విజయవంతంగా నడుపుకొని సంతోషంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంస్థకి ఎంతోగాను కృషి చేస్తూ.. ముందుకు నడిపిస్తున్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి లాగే కష్ట పడుతూ కంపెనీని మరింత ముందుకు నడిపించాలని కోరారు.

### అభివృద్ధిని గాలికి వదిలేసి

# ఫిరాయింపులను ప్రోత్సహిస్తారా

**ఉద్యమకారుల కమిటీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి**



**విశ్వంభర, ఎల్బీనగర్ :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని గాలికి వదిలివేసి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు అని మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమ కారుల కమిటీ కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్కే పురంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించిన మీరే, ఇప్పుడు నాయకుల ఇంటి దగరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం సిగ్గు చేటన్నారు. పార్టీ మారినప్పుడు కేసులు వేసి ఇప్పుడు స్వాగతం చెప్పడం ఎంటని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ఈ ప్రభుత్వం పాలించే అర్హత కోల్పోయిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో కన్న, ఢిల్లీ లోనే ఎక్కువ ఉంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయి ఉండి ఇతర గుర్తుల మీద గెల్చిన పార్టీల వారిని రావొచ్చు అని అనడం సిగ్గు చేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



**విశ్వంభర, చింతపల్లి :** చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వాహించారు. ప్రజావాణిలో ఎంపీడీవో సుజాత దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల ప్రజల నుంచి 91దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆమె ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



దివంగత నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ పుట్టిన రోజు సందర్భంగా ఎన్ఎస్‌యూఐ అధ్వర్యంలో గాంధీభవన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇన్ ఛార్జ్ దీపదాస్ మున్షి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, బల్మూర్ వెంకట్, మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. – విశ్వంభర, నాంపల్లి

### బాగ్ అంబర్పేట్‌లో

# ఎమ్మెల్యే కాలేరు పాదయాత్ర



**విశ్వంభర, అంబర్పేట్ :** నియోజకవర్గంలోని బాగ్ అంబర్పేట్ డివిజన్ పోచమ్మ బస్తీ, కురుమ బస్తీలో సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనిలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు, తాగునీరు, వీధి దీపాల తదిర సమస్యల గురించి ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే బీఆర్ఎస్ నాయకుడు బొట్టు శ్రీను తల్లికి ఆక్సిడెంట్ అయ్యిందని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, హేమలత, ఎలక్ట్రిసిటీ ఏఈ సౌమ్య, జిహెచ్ఎంసి డిఈ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, వాటర్ వర్క్స్ అధికారి మజీద్, డివిజన్ ప్రెసిడెంట్ చంద్రమోహన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా

# బాధ్యతలను చేపట్టిన మల్ రెడ్డి రాంరెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రాంరెడ్డిని బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ను సోమవారం రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వ్యవ స్థాప రాష్ట్ర అధ్యక్షుడు బొర్ర అరుణ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సింగల్ విండో మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఎల్లు అశోక్ రెడ్డి, కుందూర్ చంద్రశేఖర్ రెడ్డి, నాగార్జున రెడ్డి జైపాల్ రెడ్డి, బండ సురేందర్ రెడ్డి, ప్రవీణ్, సందీప్ నాయక్, దారమల్ల రమేష్, మహేందర్, మహేష్, తరుణ్, అనిల్ యాదవ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తాకి సన్మానం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తాను తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేందర్ గుప్తా మాట్లాడుతూ.. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందు ఉంటానని, అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడే జర్నలిస్టులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలి, టీజేయూ గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి, టిజేయు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, టీజేయూ మండల ఉపాధ్యక్షుడు ఎస్కే అజిత్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్, టీజేయూ మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్, టీజేయూ సహాయ కార్యదర్శి పానుగంటి బాలగంగాధర్, టీజేయూ కోశాధికారి కట్టెకోల రమేష్, టీజేయూ మండల కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత, గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఏపీ సీఎం చంద్రబాబును

# కలిసిన ఎమ్మెల్యేలు

**విశ్వంభర, కూకట్‌పల్లి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తిరుమల దైవదర్శనానికి వచ్చే భక్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధులు తీసుకువచ్చే సిఫార్స్ లేఖలను పరిగణలోకి తీసుకొని, ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ చంద్రబాబు నాయుడు లెటర్లను స్వీకరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## విశ్రాంత ఆర్మీ జవానుకు సన్మానం

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఆంబోజు ఆంజనేయులు ఆర్మీలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తూ రిటైర్మెంట్ తీసుకొని బిజెపిలో చేరి ఆత్మకూరు(ఎం) మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు అయిన సందర్భంగా ఆంజనేయులుని భువనగిరిలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం బూర నర్సయ్య గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాశీనాథ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేష్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పక్కిరు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి పాల్గొన్నారు.




## పోలీసులకు సన్మానం

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళుతున్న ఎస్ఐ నాగరాజుని, బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కృష్ణయ్యని నీడ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం, బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోసన కిష్టయ్య,వడ్డెర సంఘం గ్రామ అధ్యక్షుడు బొంత మల్లయ్య పాల్గొన్నారు.

# కూల్చివేతను అడ్డుకున్న కార్పొరేటర్లు



**విశ్వంభర, మేడిపల్లి :** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. కూల్చివేతను బీఆర్ఎస్ కార్పొరేటర్లు పోచయ్య, హరిశంకర్ రెడ్డి అడ్డుకోవడంతో వారిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కూల్చివేత కుట్రలో భాగమేనని నిర్మాణాలకు హెచ్ఎండీఏ, పీర్జా దిగూడ మున్సిపల్ నుంచి అన్ని అనుమతులు ఉన్నాయని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కప్పట్రాళ్ల విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి



### మాజీ ఎస్పీ రవి కృష్ణ

**విశ్వంభర, దేవనకొండ :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కప్పట్రాళ్ల గ్రామ దత్త పుత్రుడు కర్నూలు జిల్లా మాజీ ఎస్పీ ఆకె రవికృష్ణ ఐపీఎస్ తండ్రి ఆకే పల్లంరాజు జ్ఞాపకార్థం ఈ సంవత్సరం పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే ఈరన్న స్కూల్ టాపర్‌కు రూ.5000 అందజేశారు. స్కూల్ సెకండ్టాపర్లు మహేష్, అరుణాచలకు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, గ్రామం నుంచి ఐఏఎస్ ఐపీఎస్‌లో రావాలని గత ఎస్పీ వర్చువల్గా విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి, పూర్వపుప్రధానోపాధ్యాయులు రామరాజు, వ్యవసాయ అధికారి అక్బర్ భాష, పాఠశాల సిబ్బంది, ప్రోగ్రాం మేనేజర్ నారాయణ, రైతు సంఘం అధ్యక్షులు రాజు, సిఆర్పి గంగన్న, చింతమాను రవికుమార్, కౌలుట్లయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రధనలో హరితహారం



**విశ్వంభర, ఆమనగల్లు :** తలకొండపల్లి మండలం చంద్రదన గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బక్కి కుమార్ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా పండ్ల మొక్కలు గ్రామ స్మశాన వాటిక దగ్గర నాటారు. మొక్కలు నాటడానికి గ్రామ పంచాయతీలో అన్ని రకాల మొక్కలు కూడా అందులో బాటలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, ఎంపీఓ రఘు 1996-97 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఔసలి రమేష్, శివాజీ, సుభాష్, నరసింహ, ఉదయ్, నాగరాజు, గ్రామ సెక్రెటరీ ప్రవీణ్ కుమారు, మాజీ సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు కృష్ణవేణి, రాజు యాదవ్, రాజేందర్రెడ్డి, రాఘవేందర్, జంగయ్య, ఉపాధ్యాయులు ఆనంద్, రవీందర్రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం




**విశ్వంభర, దేవరకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగరంలోని పాఠశాల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని భరతమాత నినాదాలతో తాటి కోల్ ఎక్స్ రోడ్ నుంచి బస్టాండ్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ.. విద్యార్థి శక్తి – జాతీయ శక్తి అంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచింది, ఏబీవీపీ దేశం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది అని అన్నారు. కార్యక్రమంలో యలమల గోపీచంద్, నగర కార్యదర్శి లింగాల రాకేష్, నగర జాయింట్ సెక్రెటరీ అంకురి శ్రీకాంత్, ఈశ్వర్, సోషల్ మీడియా యలమల హేమ సుందర్, ఎంకేఆర్ కళాశాల అధ్యక్షుడు దామోజీ అమితేష్, సైదులు, సిద్ధు, భరత్, శివ, మహేందర్, మారుతి, యశ్వంత్ పాల్గొన్నారు.

# దళిత ఎస్ఐ ఆత్మహత్యకు కారణమైన సిబ్బందిని రిమూవ్ చేయాలి

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్



**విశ్వంభర, సూర్యాపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన సీఐ మరియు సిబ్బందిని తక్షణమే సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది, తల్లమల్ల హసేన్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపీలు డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సై ఆత్మహత్యకు బాధ్యులైన వారిని శిక్షించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సీఐ జితేందర్ రెడ్డి మరియు తోటి సిబ్బంది వేధింపుల వల్లనే ఎస్సై శ్రీరాముల శ్రీనివాసులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని అన్నారు. సీఐ మరియు కానిస్టేబుల్ ల వేధింపులపై డీఎస్పీ జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా పోలీస్ అధికారులు శాఖా పరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోవడం మూలంగానే ఒక ఉన్నత భవిష్యత్తు కలిగిన దళిత ఎస్సై ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. డిప్యూటీ సీఎం మరియు ఇద్దరు క్యాబినెట్ మినిస్టర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొయిళ్ల అఖిల్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు నాగేందర్ నాయక్, సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిజాల సురేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు చిన్నపంగి నరసయ్య, వేల్పుల వెంకన్న, దయానంద్, సతీష్, న్యాయవాది ఎడిండ్ల అశోక్, మాల మహానాడు జిల్లా నాయకులు పిండిగ అశోక్, ఎడ్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# పీఏసీఎస్‌కు జాతీయస్థాయిలో అవార్డు గర్వించదగ్గ విషయం

### చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి

**విశ్వంభర, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి జాతీయస్థాయిలో అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని సంఘ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా తాను క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన రాజకీయ అనుభవాలను పునికి పుచ్చుకొని ఆయన సహకారంతోనే రాజకీయంగా ఎదగడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మంత్రి సహకారంతో సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్వం చేశారు. అనంతరం బ్యాంకింగ్ సేవా రంగంలో రైతులకు మెరుగైన సేవలు అందించినందుకు గాను పిఏసిఎస్‌కు జాతీయ కో–ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి ఎక్సెలెన్స్ అవార్డు రావడం పట్ల సంఘ చైర్మన్‌ను పాలకవర్గ సభ్యులను మాజీ చైర్మన్ ఎలమంద్ర రామన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలికోట వరప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు. 1981–82 స్థాపించిన సంఘం అంచలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయిలో అరుదైనా గుర్తింపు రావడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయి, జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీటీసీ సభ్యులుమంచినీళ్ల దుర్గయ్య, రేవెల్లి మమత, చల్ల రమాదేవి, ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సంఘ మాజీ చైర్మన్ ఎనమంద్ర వామన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలికోట వరప్రసాద్, కోట సమ్మయ్య, కటకం అశోక్, పాలకవర్గ సభ్యులు చీర్ల తిరుపతిరెడ్డి, మేసినేని కృష్ణారావు, చీర్ల శ్రీనివాస్, పంతంగి సుమన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్య

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో విఘాతం కల్పిస్తే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని అన్నారు. అలాగే మండల కేంద్రంలో, మండల పరిసరాల ప్రాంత గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని, వాహనదారులు మైనర్లకు వెహికిల్స్ ఇచ్చి రోడ్ల మీదికి పంపిస్తే బైకు యజమానిపై చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా యువత గంజాయికి బానిస కావద్దని నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులకు దూరంగా ఉండాలి అని యువతను కోరారు. ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు, యాకూబ్, నరేందర్, హుస్సేన్, శీను, రామచందర్, లక్ష్మణ్, ఆంజనేయులు, విజయ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తా

- సుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**విశ్వంభర, కరీంనగర్ :** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సుడా వైస్ చైర్మన్‌గా ఉన్న అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కోమటిరెడ్డి చార్జి ఇచ్చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, విప్‌లు లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, విజయరమణా రావు, మక్కాన్‌సింగ్‌రాజ్ టాగూర్ తదితరులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలతో పాటు నగరంలో విలీనమైన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ప్రతీ కార్యకర్త, నాయకులకు అందుబాటులో ఉండి వారు తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. వైయస్ఆర్ జయంతి రోజు బాధ్యతలు తీసుకోవడం శుభపరిణామం అని నరేందర్ రెడ్డి అన్నారు. నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్‌కి సరస్వతి విద్యాలయం విద్యార్థులు

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్‌లో ఆత్మకూర్(ఎం) మండల కేంద్రానికి చెందిన సరస్వతి విద్యాలయం స్కూల్ విద్యార్థులు బూడిద శ్రీహర్ష తండ్రి బూడిద శేఖర్ గౌడ్, కోరె మోహిత్ రత్న తండ్రి కోరె అశోక్‌లు స్టేట్ సెలక్షన్స్‌కి ఎంపికయ్యారు. వీరు 2024–25 విద్యా సంవత్సరానికి గాను తేదీ 11/07/2024న హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌కి హాజరుకానున్నారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్యగౌడ్, వైస్ ప్రిన్సిపాల్ కొమిరిశెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు.





# భార్యను చంపి భర్త ఆత్మహత్యాయత్నం

**విశ్వంభర, మేడిపల్లి :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం తుంబ రావుపేట గ్రామంలో భార్యపై అనుమానంతో హత్య చేసిన భర్త ఆపై పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నం అనంతరం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట లొంగిపోయిన నిందితుడు. పోలీసుల వివరాల ప్రకారం ఉపాధి నిమిత్తం బెహరాన్ వెళ్లి పనిచేసే రాయంచు లింగం 48 సంవత్సరాలు ఆదివారం సాయంత్రం బెహరాన్ నుంచి తిరిగివచ్చి రాత్రి తన భార్య లక్ష్మీ 40 సంవత్సరాలు పడుకున్న సమయం చూసి తలపై పారతో బాది హత్య చేశాడు. అనంతరం ఎస్సార్ ఎస్పీ కెనాల్ వద్ద పురుగుల మందు తాగి పోలీస్ స్టేషన్కు వెళ్లి భార్యను హత్య చేసిన విషయం చెప్పి లొంగిపోయాడు. లింగంను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లింగం పరిస్థితి విషమంగా ఉంది. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మేడిపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేసి విచారణ జరుపుతున్నారు.



# రష్యా వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీ

- ఘన స్వాగతం పలికిన రష్యా ఉప ప్రధాని
- నేడు పుతిన్‌తో సమావేశం

**విశ్వంభర, ఢిల్లీ :** రెండు రోజుల రష్యా పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరిన ప్రధాని నరేంద్రమోదీ మాస్కోకు చేరుకున్నారు. మాస్కో విమానాశ్రయంలో రష్యా తొలి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. ప్రధాని మోదీ రెండు రోజులపాటు రష్యాలో పర్యటించనున్నారు. సోమవారం రాత్రి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమై భారత్-రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. మంగళవారం భారత్-రష్యా 22వ వార్షిక సదస్సులో పాల్గొననున్నారు. అదేవిధంగా రష్యాలోని భారత సంతతి ప్రజలతో ప్రధాని మోదీ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా వారితో పలు అంశాలపై మాట్లాడనున్నారు. అనంతరం రెండు రోజుల రష్యా పర్యటనను ముగించుకుని ప్రధాని అక్కడి నుంచి ఆస్ట్రియాకు వెళ్లనున్నారు. ఆస్ట్రియాలో ఒకరోజు పర్యటించి భారత్‌కు తిరిగి రానున్నారు.



# లవర్లతో జంప్ అయిన 11 మంది భార్యలు

- ఆవాస్ యోజన డబ్బులు రాగానే ఉదంతం
- యూపీలో దారుణమైన ఘటన

**విశ్వంభర, హైదరాబాద్ :** సామాన్య ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజనను ప్రారంభించారు. కానీ ఇప్పుడు దాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. అయితే ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌లో ఓ వింత ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిచ్‌లాల్ బ్లాక్‌లోని తొమ్మిది గ్రామాలకు చెందిన 11 మంది మహిళలు తమ ఖాతాల్లో మొదటి విడత పీఎం ఆవాస్ యోజన జమ కావడంతో భర్తలను వదిలి ప్రేమికులతో పారిపోయారు. ఈ విషయం బయటకు రావడంతో అధికారులు విచారణ ప్రారంభించారు. బాధిత భర్తలు బ్లాక్‌లోని ఉన్నతాధికారులను కలిసి విషయం గురించి వారికి తెలియజేశారు. దీంతో బ్లాక్ అధికారులు రెండవ విడత అందించకుండా చర్యలు ప్రారంభించారు. రాష్ట్రంలోని మహారాజ్ గంజ్‌లో చాలా మంది అమ్మాయిలు తమ ప్రేమికులతో పారిపోవడానికి దీనిని ఒక మార్గంగా ఉపయోగించుకున్నట్లు నివేదికలు వెలువడుతున్నాయి. వాస్తవానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన మొదటి విడత తీసుకున్న తర్వాత 11 మంది మహిళలు తమ ప్రేమికులతో పారిపోయారని ఆరోపించారు భర్తలు. ఈ వార్త ఆ ప్రాంతమంతా దావానలంలా వ్యాపించింది. నివేదికల ప్రకారం.. భార్యలను కోల్పోయిన బాధితులు ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇంతమందికి గృహ నిర్మాణ పథకం కింద అధికారులు తదుపరి విడత ఇవ్వకపోవడమే సమస్యగా మారింది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాకు చెందిన ఈ సంఘటన జిల్లాలోని తుతిహరి, శీతలాపూర్, చాటియా, రాంనాదర్, బకుల్దిహ, ఖేషర కిషూన్‌పూర్, మేధౌలి గ్రామాలలో సుమారు 2350 మంది లబ్ధిదారులకు పిఎం ఆవాస్ యోజన విడతలవారీగా అందింది. వీరిలో పలువురి ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. వీరిలో 11 మంది మహిళలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన మొదటి విడత రూ. 40,000 అందిన వెంటనే తమ భర్తలను విడిచిపెట్టి ప్రేమికుడితో వెళ్లిపోయారు. పీఎం ఆవాస్ యోజన కింద ఈ డబ్బును వేరే చోట ఉపయోగించినట్లయితే, వారి నుండి కూడా డబ్బు రికవరీ చేయబడుతుందనే నిబంధన ఉంది. గతంలో బారాబంకి జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే వెలుగులోకి వచ్చింది.

**ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అంటే ఏమిటి?**

దీని కింద పేద, మధ్య తరగతి కుటుంబాలు శాశ్వత ఇళ్లు పొందుతాయి. ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ. 2.5 లక్షలు సబ్సిడీ ఇస్తుంది. ఈ రాయితీ ఆదాయాన్ని బట్టి రుణంపై ఇస్తారు.

# అలా అయితే నీట్ రీ టెస్ట్

- సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- దర్యాప్తులో వేగం పెంచాలని సూచన



**విశ్వంభర, ఢిల్లీ :** దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న నీట్ యూజీ 2024లో అక్రమాలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని అర్థమైందని కోర్టు పేర్కొంది. అయితే, ఇది 23 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం కాబట్టి 'నీట్ రీ టెస్ట్' విషయాన్ని తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని తెలిపింది. నీట్ యూపీ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకైందని, పరీక్షలో అవకతవకలు, అక్రమాలు జరిగాయని, కాబట్టి ఈ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టులో మొత్తం 38 పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ పేపర్ లీకైందనే విషయం స్పష్టమైందని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసినట్లు రుజువైనా, నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా రీ టెస్టుకు ఆదేశిస్తామని తెలిపింది. లీకైన నీట్ పేపర్ ఎంతమందికి చేరిందో.. ఎలా చేరిందో గుర్తించారా..? అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. 'లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు..? ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు..? వీటన్నింటిపై మాకు సమాధానాలు కావాలి.' అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. నీట్ ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందనే విషయాన్ని వెల్లడించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని, నీట్‌పై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో వెల్లడించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జూలై 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అఫిడవిట్‌లు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు ఆదేశాలు జారీచేసింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది.




# మణిపూర్‌లో రాహుల్ పర్యటన

**బాధితులకు పరామర్శ**

**విశ్వంభర, ఢిల్లీ :** అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌లో కాంగ్రెస్ ఎంపీ, విపక్ష నేత రాహుల్ గాంధీ పర్యటన కొనసాగుతోంది. విష్ణుపూర్‌లోని మైరంగ్ పునరావస శిబిరంలో బాధితులను రాహుల్ పరామర్శించారు. శిబిరంలో తలదాచుకుంటున్న వారితో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఇక అంతకుముందు రాహుల్ గాంధీ సోమవారం మధ్యాహ్నం ఇంఫాల్‌కు చేరుకున్నారు. ఆపై రాహుల్ జిరిబాం శరణార్థ శిబిరాల్లో తలదాచుకుంటున్న బాధితులతో ముచ్చటించనున్నారు. రాహుల్ మణిపూర్ పర్యటన సందర్భంగా జిరిబాం అధికారులు బందోబస్తు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. జిరిబాంను నో ఫ్లై జోన్‌గా ప్రకటించారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మణిపూర్ పర్యటనపై బీజేపీ ఎంపీ రవి శంకర్ ప్రసాద్ స్పందించారు. మణిపూర్ సున్నితమైన అంశమని, అక్కడ శాంతి నెలకొనేలా ప్రతి ఒక్కరూ పూనుకోవాలని అన్నారు. కానీ రాహుల్ గాంధీ సున్నితమైన మణిపూర్ వ్యవహారాన్ని రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మణిపూర్‌పై పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతృత్వంలో విపక్షాలు ఎలాంటి రభస సృష్టించాయో చూశామని చెప్పారు. నూతన పార్లమెంట్ భవనంలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు బదులిస్తూ ప్రధాని మాట్లాడుతుంటే ఆయన ప్రసంగాన్ని అడ్డుకున్నారని మండిపడ్డారు.

విపక్ష నేతగా రాహుల్ గాంధీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆశిస్తామని, కానీ ఆయన తీరు విచారకరమని రవిశంకర్ ప్రసాద్ పేర్కొన్నారు.



## ముంబైని ముంచెత్తిన వర్షం

- రోడ్లన్నీ జలమయం
- రికార్డు స్థాయిలో వాన
- విద్యాసంస్థలకు సెలువులు

**విశ్వంభర, ముంబైః** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో వర్షం దంచికొట్టింది. సోమవారం తెల్లవారుజామున మొదలైన వాన ఉదయం 7 గంటలవ వరకు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో వర్షపు నీరు ముంబై మహానగరాన్ని ముంచెత్తింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోవడంతో వాహనాలు నిలిచిపోయాయి. పలుప్రాంతాల్లో కార్లు, మోటారు సైకిళ్లు నీళ్లలో మునిగిపోయాయి. 7 గంటల్లో 300 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. అంధేరి, కుర్లా, భండూప్, కింగ్స్ సర్కిల్, దాదర్‌తోపాటు పలు ప్రాంతాలు నీటమునిగాయని చెప్పారు. భారీ వర్షానికి డ్రెయినేజీలు పొంగిపొర్లుతున్నాయని, దీంతో చాలా ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయని వెల్లడించారు. దీంతోపాటు పట్టాలపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో సబర్బన్ రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. పలు రైళ్లను అధికారులు రద్దుచేశారు. పలు రైళ్లను సెంట్రల్ రైల్వే తాత్కాలికంగా రద్దు చేసింది. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. ఇక భారీ వర్షాల కారణంగా ముంబైలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలకు మున్సిపల్ కార్పొరేషన్ సెలవు ప్రకటించింది.

# రాయ్‌గఢ్ ఫోర్ట్‌ను ముంచెత్తిన వరద

- చిక్కుకుపోయిన 30 మంది పర్యాటకులు
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**విశ్వంభర, ముంబై :** మహారాష్ట్రను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో సైతం వర్షం దంచికొట్టింది. ఏకంగా ఏడు గంటల్లో 300 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదైంది. దీంతో అనేక ప్రాంతాలు నీట మునిగాయి. ప్రధాన రహదారులు నదులను తలపించాయి. పలుప్రాంతాల్లో కార్లు, మోటారు సైకిళ్లు నీళ్లలో మునిగిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం రాయ్‌గఢ్ ఫోర్ట్‌ను సైతం వరద చుట్టుముట్టింది. ఆదివారం సెలవు దినం కావడంతో ఫోర్ట్‌కు భారీ సంఖ్యలో పర్యాటకులు పోటెత్తారు. వాతావరణం చల్లగా ఉండటంతో చుట్టుపక్కల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఫోర్ట్ సందర్శనకు తరలివచ్చారు. మధ్యాహ్నం 3:30 నుంచి 4 గంటల మధ్యలో అక్కడ భారీ వర్షం కురిసింది. ఫోర్ట్ ప్రాంతాల్లో కుండపోత వర్షం కారణంగా ఒక్కసారిగా వరద ముంచెత్తింది. దీంతో సుమారు 30 మందికిపైగా పర్యాటకులు అక్కడ చిక్కుకుపోయారు. వారంతా ఎటూ వెళ్లలేని పరిస్థితి. సాయం కోసం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఇందుకు సంబంధించిన భయానక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కొండలపై నుంచి ఉధృతంగా కిందకు జారుతున్న జలపాతాన్ని పోలిన నీటి ప్రవాహం మధ్య పర్యాటకులు రెయిలింగ్‌లు, మెట్లను పట్టకుని కనిపించారు.



## పిఠాపురం నుంచే ప్లాస్టిక్ నివారణ

- ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టాలి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు

**విశ్వంభర, విశాఖపట్నం :** ప్లాస్టిక్ పర్యావరణానికి పెను ముప్పుగా మారిన విషయం తెలిసిందే. దీని వినియోగం తగ్గించాలని ప్రభుత్వాలు సైతం ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా మార్పు మాత్రం రావడం లేదు. కొన్నిసార్లు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నా అది కొద్ది రోజులకే పరిమితమవుతోంది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. తన సొంత నియోజకవర్గం పిఠాపురం నుంచే ఇది ఆచరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పూర్తిగా తగ్గించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపర్‌తో చేసిన కవర్లతో ఇవ్వొద్దన్నారు. ప్రసాదాల పంపిణీకి తాటాకు బుట్టలు, దొన్నెలు వాడాలని పేర్కొన్నా రు. ఈ తరహా ప్రయోగం పిఠాపురం ఆలయాల్లోనే ప్రయోగాత్మకంగా చేపట్టాలని నిర్దేశించారు.

**'మట్టి గణపతినే పూజించండి'**

కొద్దిరోజుల్లో వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రజలు మట్టి వినాయకులనే పూజించాలని, వేడుకల్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పిఠాపురంలో మట్టి వినాయకుడి విగ్రహాలతోనే పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని పవన్ అధికారులకు సూచించారు. 'మన వేడుకలు, ఉత్సవాల్లో పర్యావరణహిత వస్తువులను వాడడం మేలు. వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. ప్రజలంతా మట్టి వినాయకులనే పూజించాలి.' అని పవన్ పేర్కొన్నారు. కాగా, సోమవారం ప్రకృతి వ్యవసాయ నిపుణుడు విజయరామ్ పవన్‌ను కలిశారు.

# 'వైఎస్ఆర్' పొలిటికల్ అస్త్రం

- కాంగ్రెస్ వ్యూహం అదే
- అందుకే జయంతి వేడుకలు
- షర్మిల ఆశలు ఫలిస్తాయా..?



**విశ్వంభర, విజయవాడ :** వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అటు ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా తల్లి విజయమ్మతో కలిసి నివాళి అర్పించారు. ఆమెతో పాటు కాంగ్రెస్ సీనియర్ లీడర్లు కూడా పాల్గొన్నారు. ఇక తెలంగాణలోనూ వైఎస్ఆర్ 75వ జయంతి సంబరాలు ఘనంగా, అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణలో నిర్వహించడమే కాకుండా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం అందడంతో వారు హాజరు కానున్నారు. అలాగే కర్ణాటక నుంచి ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొననున్నారు. ఎలాగైనా ఏపీలో కాంగ్రెస్ పార్టీకు పూర్వవైభవం తీసుకువచ్చి సౌత్ ఇండియాలో అటు ఏపీ, తెలంగాణ, కర్ణాటకల్లో పాగా వేయాలని ప్రయత్నాలు చేస్తోంది కాంగ్రెస్ అధిష్టానం. దీనిని ఊతం ఇచ్చేలా కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో సంచలన ట్వీట్ చేశారు. తనకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను వైఎస్ షర్మిల నెరవేర్చగలరని ధీమాను వ్యక్తం చేశారు. అదే క్రమంలో సోనియా గాంధీ కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తలుచుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అలాంటి పటిష్టమైన నాయకత్వ లక్షణాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వైఎస్ షర్మిల అయితేనే ఏపీలో రాణించగలరని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఈ కీలక భేటీకి వేదికైంది ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలోని మంగళగిరి. ఇప్పటికే దేశంలో ఎన్డీయే సర్కార్ కొలువు దీరినప్పటికీ ఇండియా కూటమి కూడా ధీటైన సీట్లతో గట్టిపోటీ ఇచ్చింది. మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చింది కాంగ్రెస్. దేశంలో ప్రతిపక్షపాత్రను పోషిస్తోంది. ఇక ఏపీ విషయానికి వస్తే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎన్నడూ లేని విధంగా ఎవరూ కనీవిని ఎరుగని రీతిలో బంపర్ మెజార్టీ సాధించింది. అటు మొన్నటి వరకూ అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసింది. దీంతో అసెంబ్లీలో ప్రజల తరఫున బలమైన స్వరం వినిపించేందుకు అవకాశం కూడా లేదని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. ఇలాంటి తరుణంలో ఏపీలో కాంగ్రెస్ ప్రత్యమ్నాయం అని చెప్పుకునేందుకు సరైన అవకాశం వచ్చిందని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. అందులో భాగంగానే ఈ కీలక భేటీ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో ఉంటూ, బలమైన క్యాడర్‌ను తయారు చేసుకుంటూ 2029 ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతోంది కాంగ్రెస్. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అగ్రనేతలందరూ వైఎస్ షర్మిలకు మద్దతుగా ఉన్నారని తెలపడం కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చర్చించుకుంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఎలాగైనా వచ్చే ఐదేళ్లలోపు పార్టీని, క్యాడర్ ను పుంజుకునేలా చేసి ధీటైన నేతలను ఎంపిక చేసుకుని భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేవీపీ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక కాంగ్రెస్ ప్రత్యమ్నాయంగా మారితే వైఎస్ఆర్ ఓటు బ్యాంకు వైసీపీ నుంచి కాంగ్రెస్ లోని షర్మిల వైపుకు తిరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నట్లు సమాచారం. దానికి అనుగుణంగానే పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం ఉన్న కూటమి ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ముందుకు సాగితే ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి తలెత్తదు. అది ఏ మాత్రం అసంతృప్తి ప్రజల్లో కనబరిచినా.. కాంగ్రెస్ పుంజుకునే అవకాశం ఉంది. అప్పుడు ప్రత్యమ్నాయంగా కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ రెండు పార్టీలు బలంగా మారే అవకాశం కనిపిస్తోందని చెబుతున్నారు రాజకీయ పరిశీలకులు. ఏపీలో జరిగే ఈ కీలక సమావేశం ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.



## ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ చేసిన లోకేశ్

- కేవలం ఆ స్టూడెంట్లకు మాత్రమే
- 25 మంది దివ్యాంగుల కోసం ప్రత్యేక జీవో

**విశ్వంభర, విశాఖపట్నం :** ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలువురు విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేశారు. వీరంతా జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన దివ్యాంగ విద్యార్థులు. ఇటీవలే ఆ విద్యార్థులకు నారా లోకేశ్ కారణంగా మేలు చేకూరిన సంగతి తెలిసిందే. నారా లోకేశ్ ఆదేశాల మేరకు సత్వరం జీవో 225 విడుదల చేయడం వల్ల.. రాష్ట్రంలోని కొంతమంది దివ్యాంగులైన విద్యార్థులు ఎంతో సాయం పొందారు. ప్రభుత్వం జారీ చేసిన ఆ జీవో వల్ల ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో 25 మంది దివ్యాంగ విద్యార్థులు సీట్లు పొందారు. దీంతో ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉండవల్లిలోని మంత్రి నారా లోకేశ్ నివాసానికి వచ్చారు. జీవో జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంత్రి లోకేశ్ అభినందించారు. వారికి ఉచితంగా ల్యాప్ టాప్‌లను అందించారు. 'సింపుల్ గవర్నమెంట్ – ఎఫెక్టివ్ గవర్నెన్స్' విధానంతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా చెప్పారు. "అధికారులతో యుద్ధ ప్రాతిపదికన జిఓ 225 విడుదల చేయించడంతో ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన 25మంది దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఉండవల్లి నివాసానికి వచ్చి నాకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులందరినీ అభినందించాను. వారికి ల్యాప్ ట్యాప్‌లను బహూకరించాను. సింపుల్ గవర్నమెంట్ – ఎఫెక్టివ్ గవర్నెన్స్ విధానంలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే మా లక్ష్యం అని వివరించాను" అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**జీవో ఏంటి?**

విజయవాడకు చెందిన మారుతీ పృథ్వీ సత్యదేవ్ అనే దివ్యాంగ విద్యార్థి జేఈఈ అడ్వాన్స్ లో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు తెచ్చుకున్నాడు. ఆ ప్రకారం అతనికి చెన్నై ఐఐటీలో సీటు దక్కాల్సి ఉంది. కౌన్సిలింగ్ రౌండ్ –1లో ఐఐటీ మద్రాసులో సత్యదేవ్ కు సీటు వచ్చింది. అయితే డాక్యుమెంట్ వెరిఫికేషన్ లో ఇంటర్ మెమోని అప్‌లోడ్ చేయడంలో సమస్య ఎదురైంది. ఏపీ ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం దివ్యాంగులకు లాంగ్వేజ్ సబ్జెక్ట్ లలో ఒకదానికి మినహాయింపు ఉంటుంది. అలా మినహాయింపు ఉన్న సబ్జెక్టు విద్యార్థి రాయరు కాబట్టి.. సర్టిఫికేట్‌లో ఎప్పటినుంచో అని మాత్రమే ఉంచుతున్నారు. దీన్ని ఐఐటీ మద్రాస్ అంగీకరించ లేదు. తనకు సహాయం చేయాలని విద్యార్థి ఈ ఏడాది జూన్ 22వ తేదీన మంత్రి లోకేష్‌కు వాట్సప్ ద్వారా మెసేజ్ చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ సెకండ్ లాంగ్వేజ్‌లోకి బదులుగా కనీస మార్కులు పొందుపర్చాని బోర్డు అధికారులకు ఆదేశించారు. దీంతో 35 మార్కులుగా పేర్కొంటూ.. మెమో జారీ చేసినా ఐఐటీ నుంచి అంగీకారం రాలేదు. ప్రభుత్వం నుంచి అధికారిక జీఓ ఉండాలని షరతు విధించారు. దీంతో వెంటనే జీఓ విడుదల చేయాల్సిందిగా లోకేశ్ ఆదేశాలిచ్చారు. అలా మొత్తం 25 మంది దివ్యాంగ విద్యార్థులకు ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, ఎన్ఐటీ లాంటి విద్యాసంస్థల్లో సీట్లు వచ్చాయి.

## వైఎస్‌కు జగన్, షర్మిల ఘన నివాళి

**వేర్వేరుగా నివాళి అర్పించిన అన్నా, చెల్లెళ్లు**




**విశ్వంభర, పులివెందుల :** వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్ జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు కడప జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని ఇచ్చారు. ' వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు తమకు పండుగ రోజని.. అలాగే కోట్లాది కుటుంబాలు ఇవాళ మహానేతను జాపకం చేసుకుంటున్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రాజన్న పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం తమకు శిరోధార్యం అని కీర్తించారు. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో చూపిన ధైర్యసాహసాలు తమకు మార్గం అని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా చివరివరకూ తాము కృషి చేస్తామని తెలిపారు. నాన్నా మీ 75వ పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు. కోట్లాది కుటుంబాలు ఇవాళ మిమ్మల్ని జ్ఞాపకం చేసుకుంటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మీ పుట్టినరోజున సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారు. అనంతరం వైఎస్ఆర్ తనయ వైఎస్ షర్మిల కూడా ఇడుపులపాయకు చేరుకుని తండ్రి రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు. ఆమెతో కూడా తల్లి విజయమ్మ పాల్గొనడం ఆసక్తిని కలిగించింది. ఒక తల్లిగా ఇద్దరు బిడ్డలను సమానంగా చూస్తానన్న సందేశాన్ని దివంగత నేత వైఎస్ఆర్ ఘాట్ సాక్షిగా తెలిపారు. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు భర్త అనిల్, కొడుకు, కోడలు, కుమార్తె, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ ఘాట్ లో తండ్రికి నివాళి అర్పించిన తరువాత వైఎస్ షర్మిల మంగళగిరి బయలుదేరి వెళ్లారు.

## టెట్ షెడ్యూల్‌లో మార్పులు

**విశ్వంభర, విశాఖపట్నం :** పీలో టీచర్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రిపరేషన్‌కు సమయం కావాలని అభ్యర్థులు చేసిన వినతిపై సానుకూలంగా స్పందించింది. పరీక్షకు మూడు నెలల సమయం ఇస్తూ షెడ్యూల్‌ను సవరించింది. తాజా షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 3 నుంచి 20వ తేదీ వరకు టెట్ నిర్వహించనున్నారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 3వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఇచ్చారు. అక్టోబర్ 3 నుంచి 20వ తేదీ వరకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థులు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అక్టోబర్ 4వ తేదీన ప్రాథమిక కీ విడుదల చేస్తారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలు స్వీకరించి.. అక్టోబర్ 27న ఫైనల్ కీ ఇస్తారు. నవంబర్ 2న టెట్ ఫలితాలు విడుదల చేయనున్నారు. ఏపీలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం చంద్రబాబు నిర్ణయించారు. ఈ క్రమంలోనే జూలై 2వ తేదీన టెట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20 వరకు టెట్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. కానీ సమయం తక్కువగా ఉండటంతో ప్రిపరేషన్‌కు సమయం ఇవ్వాలని ఉద్యోగార్థులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్‌కు కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు.



## ఉచిత ఇసుక విధానంపై మార్గదర్శకాలు

- జీవో నెంబర్ 43 విడుదల
- సీఎం చంద్రబాబు కీలక సూచనలు

**విశ్వంభర, అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొత్తగా ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. గత ప్రభుతవం తీసుకు వచ్చిన ఇసుక విధానాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కొత్త విధానమ్షన్ని తీసుకు చ్చే వరకూ ఉచిత ఇసుక సరఫరాకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు జీవో నంబర్ 43ను చంద్రబాబు నాయుడు సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఇసుకను లోడ్ చేసుకునేందుకు.. అన్ లోడ్ చేసుకునేందుకు కూలీల ఖర్చులు, రవాణా, పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కొద్ది రోజుల కిందట ఇసుక విధానంపై గనుల శాఖ మంత్రి సమక్షంలో సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా గతంలోలా ఉచిత విధానం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ఎనిమిదో తేదీ నుంచి అమలు చేస్తామని కూడా ప్రకటించారు. దీంతో కొద్ది రోజులుగా ఇసుక కొనుగోలును వినియోగదారులు తగ్గించారు. ఎనిమిదో తేదీన అంటే సోమవారం ఉదయమే.. స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలతో బారులు తీరారు. అయితే ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదల కాకపోవడంతో.. వారికి లోడింగ్ చేయలేదు. జీవో ఇంకా విడుదల కాకపోవడంతో అధికారులు ఎదురు చూపులు చూశారు. ఇసుక కోసం పెరుగుతున్న డిమాండ్ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. వెంటనే జీవో విడుదల చేయాలని చంద్రబాబు సూచించారు. మధ్యాహ్నం ఉచిత ఇసుక పాలసీపై ప్రభుత్వం జీవోను చంద్రబాబు తన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2019 వరకు ఉచిత ఇసుక విధానం అందుబాటులో ఉండేది. తర్వాత వైసీపీ ప్రభుత్వం పలు రకాల విధానాలు అమలు చేసి చివరికి రాష్ట్రం మొత్తం ఇసుకను ఒకే కంపెనీకి అప్పగించాలని నిర్ణయించారు. మొదట జేపీ పవర్ వెంచర్స్ అనే కంపెనీ తర్వాత టర్న్ కీ అనే మరో కంపెనీ ఈ ఇసుక అమ్మకాలను పర్యవేక్షించారు. తర్వాత తెలంగాణకు చెందిన ప్రతిమా కంపెనీ కూడా కాంట్రాక్ట్ దక్కించుకుంది. కొత్త ప్రభుత్వం రావడంతో ఆ కంపెనీలనతో ఒప్పందాలను రద్దు చేసుకోనున్నట్లుగా తెలుస్తోంది. స్వచ్ఛందంగా వెళ్లిపోవడానికి ఆ కంపెనీలు అంగీకరించినట్లుగా తెలుస్తోంది. పూర్తి స్థాయిలో మార్గదర్శకాలను ప్రభుత్వం సిద్ధం చేసిన తర్వాత ఇసుక విధానంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు నుంచి ఉచితం అని ప్రకటించారు కాబట్టి.. హడావుడిగా అమల్లోకి తెచ్చారని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# ఛాంపియన్స్ ట్రోఫీ డ్రాఫ్ట్ షెడ్యూల్

## మార్చి 1న భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్..

## అసలు టీమిండియా పాక్‌కు వెళుతుందా..?



**విశ్వంభర, స్పోర్ట్స్ :** టీ20 ప్రపంచకప్ ముగిసింది. ఇప్పుడు అందరి దృష్టి వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీపై పడింది. ఎనిమిది దేశాలు ఈ టోర్నీలో పాల్గొననున్నాయి. ఫిబ్రవరి 14 నుంచి మార్చి 19 వరకు ఈ టోర్నీ పాకిస్తాన్ వేదికగా జరగనుంది. ఇప్పటికే ఈ టోర్నీకి సంబంధించిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అందజేసింది. అయితే.. ఈ షెడ్యూల్ కు బీసీసీఐ ఇంకా తమ సమ్మతిని తెలపలేదు. పాక్ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం.. ఈ టోర్నీలో మొత్తం 15 మ్యాచులు జరగనున్నాయి. వీటిలో ఏడు మ్యాచులకు లాహోర్, మూడు మ్యాచులకు కరాచీ, ఐదు మ్యాచులకు రావల్పిండి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులు విభజించారు. గ్రూపు ఏలో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఉండగా, గ్రూపు బిలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, అఫ్ఘనిస్తాన్‌లు ఉన్నాయి. భద్రతాపరమైన కారణాల దృష్ట్యా టీమ్‌ఇండియా మ్యాచ్‌లు అన్నీ కూడా లాహోర్‌లోనే జరగనున్నాయి. ఒకవేళ భారత్, సెమీ ఫైనల్, ఫైనల్‌కు క్వాలిఫై అయితే.. ఆ మ్యాచ్‌లను కూడా లాహోర్‌లోనే నిర్వహించనున్నట్లు ఐసీసీకి పీసీబీ తెలిపింది. ఇక క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదరుచూసే భారత్, పాకిస్తాన్ మ్యాచ్ మార్చి 1న జరగనుంది. కాగా.. ఇరుదేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల కారణంగా 2008 నుంచి భారత జట్టు పాకిస్తాన్‌లో పర్యటించడం లేదు. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకు పాక్‌లో పర్యటించేది లేనిది ఉంటుందని ఇప్పటికే బీసీసీఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా.. భారత ప్రభుత్వం నుంచి అనుమతి వస్తేనే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ పాక్‌కు వెళ్లనుంది.

**ఛాంపియన్స్ ట్రోఫీ 2025 డ్రాఫ్ట్ షెడ్యూల్..**

ఫిబ్రవరి 19 - న్యూజిలాండ్ వర్సెస్ పాకిస్థాన్ - కరాచీ
ఫిబ్రవరి 20 - బంగ్లాదేశ్ వర్సెస్ భారత్ - లాహోర్
ఫిబ్రవరి 21 - అఫ్గనిస్థాన్ వర్సెస్ దక్షిణాఫ్రికా - కరాచీ
ఫిబ్రవరి 22 - ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ - లాహోర్
ఫిబ్రవరి 23 - న్యూజిలాండ్ వర్సెస్ భారత్ - లాహోర్
ఫిబ్రవరి 24 - పాకిస్థాన్ వర్సెస్ బంగ్లాదేశ్ - రావల్పిండి
ఫిబ్రవరి 25 - అఫ్గనిస్థాన్ వర్సెస్ ఇంగ్లాండ్ - లాహోర్
ఫిబ్రవరి 26 - ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా - రావల్పిండి
ఫిబ్రవరి 27 - బంగ్లాదేశ్ వర్సెస్ న్యూజిలాండ్ - లాహోర్
ఫిబ్రవరి 28 - అఫ్గనిస్థాన్ వర్సెస్ ఆస్ట్రేలియా - రావల్పిండి
మార్చి 1 - పాకిస్థాన్ వర్సెస్ భారత్ - లాహోర్
మార్చి 2 - దక్షిణాఫ్రికా వర్సెస్ ఇంగ్లాండ్ - రావల్పిండి
మార్చి 5 - సెమీ ఫైనల్ 1 - కరాచీ
మార్చి 6 - సెమీ ఫైనల్ 2 - రావల్పిండి
మార్చి 9 - ఫైనల్ - లాహోర్



# స్మృతి మంధాన మనసులో ఉంది ఇతడేనా?

**విశ్వంభర, స్పోర్ట్స్ :** టీమ్‌ఇండియా మహిళా స్టార్ ప్లేయర్ స్మృతి మంధానకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన అందంతోనే కాదు ఆటతీరుతోనూ పెద్ద సంఖ్యలో అభిమానులకు సంపాదించుకుంది. ఇంత వరకు బాగానే ఉన్నా ఆమె మనసులో వ్యక్తి చోటు సంపాదించుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆమె చెప్పకనే చెప్పింది. కాగా.. వారి బంధానికి ఐదేళ్లు పూర్తి కావడం గమనార్హం. సంగీతకారుడు, ఫిల్మ్ మేకర్ పలాష్ ముచ్చల్‌తో స్మృతి మంధాన ప్రేమలో ఉంది. ఈ విషయాన్ని ఇన్‌డైరెక్ట్‌గా తెలియజేసింది. మంధానతో కలిసి కేక్ కట్ చేసిన ఫోటోలను పలాష్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అంతేనా తమ మధ్య బంధానికి ఐదేళ్లు నిండాయి అని అర్థం వచ్చేలా ఐదు అంటూ హార్ట్ ఎమోజీలను జత చేశాడు.దీనిపై మంధాన స్పందించింది. లవ్ సింబల్స్‌తో తన సంతోషాన్ని తెలియజేసింది అమ్మడు. వీరి పోస్టులు వైరల్‌గా మారగా.. నెటిజన్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

**ఎవరీ పలాష్ ముచ్చల్..**

బాలీవుడ్ సింగర్ పాలక్ ముచ్చల్ సోదరుడే పలాష్ ముచ్చల్. బాలీవుడ్ స్టార్ హీరోలు సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్ మూవీల్లో పాలక్ పాటలు పాడగా.. 29 ఏళ్ల పలాష్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. టీ సిరీస్, జీ మ్యూజిక్ కంపెనీ, పాల్ మ్యూజిక్ వంటి కంపెనీలతో మమేకమై 40కి పైగా మ్యూజిక్ వీడియోలు చేశాడు. ఖేలే హమ్ జీ జాన్ సే మూవీలో కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా వెబ్ సిరీస్ డైరెక్టర్‌గానూ పేరు తెచ్చుకున్నాడు.

# పారిస్ ఒలింపిక్స్ చెఫ్ దే మిషన్‌గా గగన్ నారంగ్..

**విశ్వంభర, స్పోర్ట్స్ :** మరికొన్ని రోజుల్లో పారిస్ ఒలంపిక్స్ మొదలుకానున్నాయి. దీనికి భారత అథ్లెట్లు సంసిద్ధమయ్యారు. పలు విభాగా నుంచి క్రీడాకారులను ఎంపిక చేశారు. జూలై 26న పారిస్ ఒలింపిక్స్ మొదలు కానున్నాయి. దీనికి చెఫ్ దే మిషన్‌గా షూటర్ గగన్ నారంగ్‌ను నియమించింది భారత అథ్లెటిక్స్ సమాఖ్య. షూటింగ్ విభాగంలో భారత్‌కు నారంగ్ నాలుగు ఒలింపిక్స్ పతకాలు తీసుకొచ్చారు. పతకధారులుగా టెన్నిస్ ఆటగాడు శరత్ కమల్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు వ్యవహరించనున్నారు. ఈ విషాన్ని ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష తెలిపారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లు రాణిస్తారని, దేశానికి పతకాలు తీసుకుస్తారని ఉష ధీమా వ్యక్తం చేశారు. ఇంతకు ముందు మిషన్ దే చెఫ్‌గా బాక్సర్ మేరీ కోమ్ ఉండేవారు. ఏప్రిల్‌లో మేరీ కోమ్ చెఫ్ దె విషన్ బాధ్యతల నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు పీటీ ఉషకు ఆమె లేఖ రాశారు. తాజాగా ఆమె స్థానంలో గగన్ నారంగ్‌కు అవకాశం వచ్చింది.



# జస్‌ప్రీత్ బుమ్రా ట్రిబ్యూట్ వీడియో..

**విశ్వంభర, స్పోర్ట్స్ :** బార్బడోస్ వేదికగా జూన్ 29న జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఏడు పరుగుల తేడాతో ఓడించి భారత జట్టు విశ్వ విజేతగా నిలిచింది. 17 ఏళ్ల తరువాత టీ20 ప్రపంచకప్‌ను మరోసారి ముద్దాడింది. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఆటగాళ్లంతా ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. టీమ్‌ఇండియా ప్రపంచకప్‌ను సాధించడంలో పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తన వంతు పాత్ర పోషించాడు. ఈ పొట్టి ప్రపంచ కప్‌లో 15 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును అందుకున్నాడు. కాగా.. తాజాగా బుమ్రా సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్ట్



చేశాడు. ఆ వీడియో కింద ఇలా రాసుకొచ్చాడు. గత కొన్ని రోజులుగా తాను కలలో జీవిస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు. ఇది ఆనందం, కృతజ్ఞతతో నిండి ఉంది అని బుమ్రా అన్నాడు. ఇక ఆ వీడియోలో విజయోత్సవ పరేడ్‌లోని దృశ్యాలతో పాటు వాంఖడే స్టేడియంలోని మూవెంట్స్ ఉన్నాయి. వాంఖడేలో టీమ్‌ఇండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ మాట్లాడిన మాటలు ఆ వీడియోకి వాయిస్ ఓవర్‌గా ఉంది. టీమ్‌ఇండియా ప్రపంచకప్‌ను సాధించి స్వదేశానికి వచ్చిన సందర్భంగా బీసీసీఐ ఆటగాళ్లను వాంఖడే స్టేడియంలో సన్మానించింది. ఈ సందర్భంగా బుమ్రా పై కోహ్లీ ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక్కడ ఉన్న అభిమానుల్లాగే తాను కూడా ఫైనల్ మ్యాచ్ లో ఓ సమయంలో మళ్లీ ప్రపంచకప్‌ను కోల్పోతున్నామా అనే భావన కలిగింది. అయితే.. ఆఖరి ఐదు ఓవర్లలో బుమ్రా అద్భుతమే చేశాడు. ఇందులో బుమ్రా వేసిన రెండు ఓవర్లు ఎంతో కీలకమైనవి. అతడు జట్టును మళ్లీ పోటీలోకి తెచ్చాడు. ఇలా ఎన్నో సార్లు బుమ్రా భారత్‌కు విజయాన్ని అందించాడు. జనరేషన్‌కు ఇలాంటి బౌలర్ ఒక్కడే ఉంటాడు. అతను ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతం అని కోహ్లీ అన్నారు.




# జియో కొత్త 5జీ బూస్టర్ ప్లాన్

**విశ్వంభర, బిజినెస్ :** జియోలో కొత్త 5జీ బూస్టర్ ప్లాన్ వచ్చేసింది. జియోలో ఇప్పటివరకు చాలా రకాల ప్రీపెయిడ్ ప్లాన్‌లు ఉన్నాయి. వీటి మీద ఈ బూస్టర్ పలాన్‌ను ఉపయోగించుకోవచ్చును. ఏ ప్రీపెయిడ్ పలాన్ అయినా ఈ అదను రీఛర్జ్ ఉపయోగించుకుని తన డేటాను పెంచుకోవచ్చును. ఈ కొత్త ప్లాన్ల ధర రూ.51, రూ. 101, రూ. 151 లుగా ఉంది. డేటా కోసం మాత్రమే రీఛార్జ్ ప్లాన్ చేయాల్సిన వారికి ఈ ప్లాన్‌లు ఉత్తమమైనవి. కొత్తగా ప్రవేశ పెట్టిన ప్లాన్‌లు అన్నీ అపరమిత డేటాతో వస్తాయి. ఈ మూడు ప్లాన్‌లకు ప్రత్యేక వ్యాలిడిటీ లేదు. ఈ ప్లాన్‌ల చెల్లుబాటు మాత్రం యాక్టివ్ ప్లాన్ వ్యాలిడిటీపై ఆధారపడి ఉంటుంది. జియో వెబ్‌సైట్‌లో ట్రూ అన్‌లిమిటెడ్ అప్‌గ్రేడ్ సెక్షన్ కింద ఈ ప్లాన్‌లు లిస్ట్ అయ్యాయి. అయితే ఇవి రూ. 479, రూ. 1,899 ప్రీపెయిడ్ ప్లాన్‌లకు అనుకూలంగా లేవు. ప్రీపెయిడ్ ప్లాన్లు మూడింటిలో చౌకైన రూ. 51 ప్లాన్కు ఇది బాగా అనుకూలంగా ఉంది. దానికి ఈ కొత్త ప్లాన్ 3జీబీ 4జీ మొబైల్ డేటాను అందిస్తుంది. ఎవరైనా 5జీ కనెక్టివిటీ బాగా ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నట్లయితే, అపరిమిత 5జీతో పాటుగా రూ.101 ప్లాన్ అయితే 6జీబీ 4జీ డేటా, రూ.151 ప్లాన్ అయితే 9జీబీ 4జీ డేటా పొందవచ్చు.

# గల్లంతైన లగేజీల జాబితాలో ఎయిర్ ఇండియా అగ్రగామి!

**విశ్వంభర, బిజినెస్:** ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ప్రయాణీకుల లగేజీలు గల్లంతైన విమాన సంస్థల్లో ఎయిర్ ఇండియా అగ్రగామిగా ఉందని 'LuggageLosers.com' తెలిపింది.ఈ సంస్థ పోయిన లగేజీ ప్రయాణికుల సంఖ్యను బట్టి కంపెనీ విమానయాన సంస్థలకు ర్యాంక్ ఇస్తుంది. దాని డేటా ప్రకారం, ఎయిర్ ఇండియా గత నెలలో 50,001 లగేజీలను కోల్పోయింది. అలాగే, ఎయిర్ ఇండియాలో ప్రతి 36 లగేజీలో ఒకటి మిస్ అవుతుంది. అలాగే, అత్యధిక సంఖ్యలో లగేజీలు పోగొట్టుకున్న విమానయాన సంస్థల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉంది. భారతీయ విమానయాన సంస్థలు ప్రతి 72 లగేజీలో ఒకదానిని కోల్పోతున్నట్లు సమాచారం. ఎయిర్ ఇండియా తర్వాత వెస్ట్‌జెట్ ఎయిర్‌లైన్స్, ఎయిర్‌లింక్స్ ఉన్నట్టు ఆ సంస్థ తెలిపింది.



# సోషల్ మీడియోలో ట్రెండవుతున్న "జియో బైకాట్" హ్యాష్‌ట్యాగ్!

**విశ్వంభర, బిజినెస్ :** రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియా, 3 ప్రధాన టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను ఏకకాలంలో పెంచాలని నిర్ణయించుకున్నాయి. ఈ అధిక ధరల పెంపు భారత టెలికాం వినియోగదారులను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో జియో వినియోగదారులు "#జియో బైకాట్"అనే హ్యాష్‌ట్యాగ్‌ని ఎక్స్ లో ట్రెండ్ చేస్తున్నారు. 40వేలకు పైగా పోస్ట్ లను షేర్ చేస్తున్నారు. మూడు కంపెనీల కంటే తక్కువ ధరకు సేవలను అందించే బీఎస్ఎన్ఎల్‌ని ప్రత్యామ్నాయంగా ఉపయోగించడానికి వినియోగదారులు ప్రయత్నిస్తున్నారు. రిలయన్స్ జియో,ఎయిర్‌టెల్ కొన్ని సరసమైన ప్లాన్‌ల నుండి 'అపరిమిత 5జీ' సేవను తొలగించాయి. మునుపటి ప్లాన్‌లోనే తమ రోజువారీ డేటా అవసరాలను తీర్చుకుంటున్న మొబైల్ డేటా వినియోగదారులు ఇకపై దాన్ని ఉపయోగించలేరు. అయితే ఇప్పుడు అదే డేటా ప్లాన్ ఎక్కువ ధరతో అందుబాటులోకి వచ్చింది. "జియో బైకాట్" అనే హ్యాష్‌ట్యాగ్‌తో పాటు, నెటిజన్లు "BSNLkigharwapsi" అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా ట్రెండ్ చేయడం ప్రారంభించారు. దీంతో బీఎస్ఎన్ఎల్‌కు మద్దతు పెరుగుతుంది. మూడు కంపెనీల రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల సర్వీస్ ప్లాన్‌లతో పోలిస్తే




ప్రభుత్వ యాజమాన్యంలోని బీఎస్ఎన్ఎల్ సర్వీస్ ప్లాన్‌లు తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. ఎక్స్ లోని వినియోగదారులు బీఎస్ఎన్ఎల్కి మారడానికి 5G కనెక్షన్‌లను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. బీఎస్ఎన్ఎల్ ప్లాన్ రూ.199తో 30 రోజుల పాటు రోజుకు 2GB డేటాను అందిస్తుంది. మరోవైపు, ఎయిర్‌టెల్ నెలకు రూ. 379 రీఛార్జ్ ప్లాన్‌తో రోజుకు 2GB డేటాను అందిస్తోంది. అలాగే రిలయన్స్ జియో రూ.349తో 28 రోజుల పాటు 2జీబీ డేటా ప్లాన్‌ను అందిస్తోంది. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ ,వొడాఫోన్ ఐడియా తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌ల ధరలను రూ.600 వరకు పెంచాయి. ఎయిర్‌టెల్ జియో రెండింటి వార్షిక రీఛార్జ్ ప్లాన్‌లు భారీ ధరలను పెంచాయి. ముందుగా రూ.2,999గా ఉన్న ఈ ప్లాన్ ఇప్పుడు రూ.3,599కి పెరిగింది ధరల పెంపుదల ఇందుకు కారణమని కంపెనీలు పేర్కొన్నాయి. ఒక్కో వినియోగదారుకు సగటు ఆదాయాన్ని (ఏఆర్పీయూ) కొనసాగించేందుకు ధరల పెంపు తప్పనిసరి అని వారు చెప్పారు. కొత్త ఛార్జీలు జూలై 3 నుండి ఎయిర్ టెల్, జియో జూలై 4 నుండి వొడాఫోన్, ఐడియాలకు అమలులోకి వచ్చాయి.




# మొబైల్ ఫోన్ యూజర్లకు గుడ్ న్యూస్..

**విశ్వంభర, బిజినెస్ :** ట్రాయ్ మొబైల్ యూజర్లకు కీలక ఫీచర్ అందుబాటులోకి తేనుంది. ట్రూ కాలర్‌ను ఉపయోగించకుండానే మనకు ఫోన్ చేసిన వారి పేరును తెలుసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తేనుంది. మన ఫోన్లో అవతలివాళ్ల ఫోన్ నంబర్ సేవ్ చేసి లేకపోయినా, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఫోన్లు వచ్చినా.. వారి పేర్లు మన మొబైల్ స్క్రీన్‌పై కనిపించేలా 'పేరు వెల్లడి సేవ' (నేమ్ ప్రజెంటేషన్ సర్వీస్)ను అందుబాటులోకి తేనుంది. ఈ నెల 15వ తేదీన ఈ సేవలను దేశవ్యాప్తంగా ప్రారంభించనుంది. సిమ్ కార్డు కొన్నప్పుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా కాలర్ల పేర్లు ఫోన్ లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ఎవరు చేస్తున్నారో గుర్తించడానికి ప్రస్తుతం చాలా మంది 'ట్రూ కాలర్' యాప్‌ను వాడుతున్నారు. అయితే, దీని వల్ల సమాచార భద్రతపై ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలోనే ట్రాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా ఇప్పటికే షమీ లాంటి ఫోన్ లలో ఇలాంటి ఫీచర్ ఒకటి అందుబాటులో ఉంది.

# నగదు నిల్వ కంపెనీలలో అంబానీనే టాప్!

**విశ్వంభర, బిజినెస్ :** భారత అగ్రసంస్థల్లో ఒకటైన రిలయన్స్ సంస్థ నగదు నిల్వ చేసే కంపెనీలలో రూ.2.08 లక్షల కోట్లతో అగ్రస్థానంలో ఉన్నట్టు బ్లూమ్ బర్గ్ నివేదిక తెలిపింది. ఆ తర్వాత రెండో స్థానంలో టాటా గ్రూప్ కు చెందిన టాటా మోటర్స్ 60వేల కోట్లతో ఉన్నట్లు నివేదికలో పేర్కొంది.

**Reliance Industries:** రూ.2.08 లక్షల కోట్ల నగదు నిల్వతో ఈ కంపెనీ అగ్రస్థానంలో ఉంది. మార్చి 31, 2024 నాటికి కంపెనీ నగదు నిల్వ రూ. 2.08 లక్షల కోట్లు. 2024 నాటికి ఈ కంపెనీ ఆదాయమే 9 లక్షల కోట్ల రూపాయలు.

**TATA:** టాటా గ్రూప్‌కు చెందిన టాటా మోటార్స్ ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. 2024 నాటికి రూ.60




వేల కోట్ల నగదు నిల్వలు ఉన్నాయని కంపెనీ తెలిపింది. కంపెనీకి అనుబంధంగా ఉన్న జాగ్వార్ ల్యాండ్ రోవర్ 45వేల కోట్ల నగదును వచ్చే ఏడాది నాటికి రుణ రహిత కంపెనీగా మార్చనుంది.

**L&T:** FY2024 నాటికి, కంపెనీ వద్ద రూ. 50వేల కోట్ల సిద్ధంగా నగదు ఉంది. FY2024లో కంపెనీ లాభం 25% పెరిగింది. కంపెనీ ఆదాయం కూడా 21% పెరిగి రూ.2.2 లక్షల కోట్లకు చేరుకుంది.

**TCS:** టాటా గ్రూప్‌నకు చెందిన మరో కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వద్ద రూ.44వేల 296 కోట్ల నగదు ఉంది. భారతదేశంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలలో అత్యధిక నగదు నిల్వలు కలిగిన సంస్థ.

**ONGC:** ప్రభుత్వ యాజమాన్యంలోని ONGC వద్ద రూ.42వేల కోట్ల నిల్వలు ఉన్నాయి. FY2024లో కంపెనీ నికర లాభం 40 శాతం పెరిగి రూ.49వేల కోట్లకు చేరుకుంది.

**Wipro:** కంపెనీ నగదు నిల్వలు రూ.40 వేల కోట్లుగా ఉన్నాయి. FY2024లో కంపెనీ $4.6 బిలియన్ల విలువైన ఒప్పందాలను పొందింది.

**Infosys:** కంపెనీ నగదు నిల్వలు రూ.39,005 కోట్లు. 2024లో ఈ కంపెనీ లాభం 26వేల 233 కోట్లు. దీని ఆదాయం 1.54 లక్షల కోట్లు.

**Indigo:** విమానయాన సంస్థ వద్ద రూ.34,738 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. 20,823 కోట్లు రెడీటుక్యాష్‌గా, 13,915 కోట్లు కన్వర్టబుల్ క్యాష్‌గా ఉన్నాయి. 2024 నాటికి కంపెనీ ఆదాయం 27% పెరిగింది.

**Coal India:** కంపెనీ వద్ద రూ.33,486 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. FY2024లో కంపెనీ లాభం 33% పెరిగి రూ.37,402 కోట్లకు చేరుకుంటుందని అంచనా.

# అరియానాతో రాజ్ తరుణ్ ఎఫైర్

## మరో బాంబు పేల్చిన లావణ్య



**విశ్వంభర, హైదరాబాద్:** రాజ్ తరుణ్, లావణ్య యవ్వారం రోజుకొక్క మలుపుతిరుగుతుంది. తనను మోసం చేశాడు అంటూ లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తనను ప్రేమ పేరుతో మోసం చేశాడని. సీక్రెట్ గా పెళ్లి కూడా చేసుకున్నాడు అంటుంది లావణ్య అనే యువతి. తనను ప్రేమించి ఇప్పుడు మరో అమ్మాయితో ఎఫైర్ పెట్టుకున్నాడు అంటూ తీవ్ర ఆరోపణలు చేసింది లావణ్య. రాజ్ తరుణ్ హీరోయిన్ మాల్వీ మల్హోత్రాతో ఎఫైర్ పెట్టుకున్నాడని.. అందుకే తనను దూరం పెడుతున్నాడని ఆరోపిస్తుంది లావణ్య. రాజ్ తరుణ్, మాల్వీ మల్హోత్రా కలిసి తిరగబడరా సామి అనే సినిమా చేశారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే తనపై లావణ్య చేసిన ఆరోపణలను రాజ్ తరుణ్ ఖండించాడు. లావణ్య అనే అమ్మాయితో రిలేషన్ లో ఉన్న మాట వాస్తవమే అని.. కాకపోతే ఆమెకు డ్రగ్స్ అలవాటు ఉందని, అలాగే వేరే అబ్బాయితో ఆమె రిలేషన్ లో ఉందని రాజ్ తరుణ్ అన్నారు. మాల్వీ మల్హోత్రాతో రిలేషన్ లో ఉన్నానంటూ ఆమె చేసిన ఆరోపణల్లో నిజం లేదు అంటున్నారు ఈ హీరోగారు. కానీ లావణ్య మాత్రం రాజ్ తరుణ్ గురించి షాకింగ్ విషయాలు బయటపెడుతోంది. తాను డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయినా మాట నిజమే కానీ తాను డ్రగ్స్ వాడలేదు అని అంటుంది లావణ్య. తాజాగా రాజ్ తరుణ్ కు బిగ్ బాస్ ఫేమ్ అరియానా గ్లోరీ కి కూడా ఎఫైర్ ఉందని ;అంటుంది రాజ్ తరుణ్ మాజీ ప్రేయసి లావణ్య. మాల్వి మల్హోత్రతోనే కాదు మరికొంతమందితోనూ రాజ్ తరుణ్ కు ఎఫైర్ ఉందని తెలిపింది లావణ్య. ఈ క్రమంలోనే అరియానాతోనూ అతను ఎఫైర్ పెట్టుకున్నాడని.. అరియానా గ్లోరీతో ఒక్కరోజు మాత్రమే షూటింగ్‌కి వెళ్లాడు రాజ్ తరుణ్. నేను కోర్స్ నేర్చుకోవడానికి మూడు నెలలు గోవా వెళ్లాను ఆ టైంలో రాజ్ తరుణ్ అరియానాకు దగ్గరయ్యాడు. నేను వెళ్లిన నెలరోజులకు రాజ్ తరుణ్, అరియానా కలవడం మొదలు పెట్టారు. ఈ విషయం నాకు రాజ్ తరుణ్ మేనేజర్, నటుడు రాజా రవీంద్ర ఫోన్ చేసి చెప్పారు.. లేకపోతే ఈ ఇద్దరి యవ్వారం నాకు తెలిసేది కాదు అని తెలిపింది లావణ్య.



## ఓటీటీలో విజయ సేతుపతి యాక్షన్ థ్రిల్లర్

సౌత్ స్టార్ విజయ్ సేతుపతి నటించిన లేటెస్ట్ మూవీ 'మహారాజ'. జూన్ 14న విడుదలైన ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. బాక్స్ ఆఫీస్ వద్ద బంపర్ వసూళ్లను రాబట్టింది. 25 రోజుల థియేట్రికల్ రన్ విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

**మహారాజ ఓటీటీ స్ట్రీమింగ్**

తాజాగా మహారాజ డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ రివీల్ చేశారు. జులై 12 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానున్నట్లు పోస్టర్ రిలీజ్ చేసింది నెట్ ఫ్లిక్స్. ఈ సినిమా తమిళ్, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. థియేటర్స్ లో మిస్ అయిన వారు ఈ సినిమాను ఇప్పుడు హాయిగా ఇంట్లో కూర్చొని ఎంజాయ్ చేయవచ్చు.

# ఆ నీచులను జైల్లో వేసి చితక్కొట్టాలి

## రేణూ దేశాయ్ ఫైర్



**విశ్వంభర, హైదరాబాద్:** సోషల్ మీడియాలో చైల్డ్ అబ్యూజ్ వీడియోలపై ఓ రెవల్యూషన్ మొదలైంది. చిన్నపిల్లలు అని కూడా చూడకుండా కొంతమంది పిచ్చి పిచ్చి కామెంట్స్.. లేకి వీడియోలు షేర్ చేస్తూ శునకానందం పొందుతున్నారు. ఎవరో ఒకరు చైల్డ్ అబ్యూజ్ వీడియో చేయడం దానికి కొంతమంది మితిమీరి కామెంట్స్ చేయడం ఈమధ్య ఎక్కువైంది. తాజాగా టాలీవుడ్ హీరో సాయి ధరమ్ తేజ్ చైల్డ్ అబ్యూజ్ వీడియో, ఫోటోల పై జాగ్రతగా ఉండాలంటూ ఓ మెసేజ్ షేర్ చేశారు. తండ్రి కూతుళ్ల రిలేషన్ మీద కూడా అసభ్యకరంగా కామెంట్లు చేస్తూ కొంత మంది ఆకతాయిలు ముచ్చట్లు పెట్టుకున్నారు. దీని పై సాయి ధరమ్ తేజ్ స్పందిస్తూ.. తండ్రి కూతుర్ల ఫోటోలు, వీడియోలు షేర్ చేసే ముందు జాగ్రత్తగా ఉండండి. సోషల్ మీడియాలో జంతువులు ఉన్నాయి. సోషల్ మీడియా అనేది క్రూరంగా తయారైంది. చెత్త కామెంట్స్ చేసే వారు ఎక్కువయ్యారు.. ఆ కామెంట్స్ మీరు చూసి తట్టుకోలేరు. దయ చేసి తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండండి అని రాసుకొచ్చాడు తేజ్. అలాగే ఇలాంటి పిచ్చి చేష్టలు చేసేవారిని శిక్షించాలి అని తెలంగాణ ముఖ్యమంత్రిని కోరాడు తేజ్. దీని పై రేవంత్ కూడా స్పందించారు. అలాంటి వారి పై చర్యలు తీసుకుంటాం అని కూడా తెలిపారు సీఎం. విషయం ఏంటంటే.. పి హనుమంత్ అనే ఛానెల్ లో కొంతమంది వీడియోలు చేస్తుంటారు. ఈ వీడియోల్లో తాజాగా ఓ తండ్రి కూతురి మీద జోక్స్ చేస్తూ చెత్త వాగుడు వాగారు. దానికో ఇంకొంతమంది పిచ్చి పిచ్చి కామెంట్స్ చేశారు. దీని పై ఇప్పుడు అందరూ సీరియస్ అవుతున్నారు. ఇక చైల్డ్ అబ్యూజ్ వీడియోలపై సెలబ్రిటీలు కూడా మండిపడుతున్నారు. మంచు మనోజ్ వాళ్ళను వదిలిపెట్టను అని సీరియస్ అయ్యారు. అడవి శేష్, విశ్వక్ సేన్ ఇలా అందరూ స్పందిస్తున్నారు. తాజాగా నటి రేణుదేశాయ్ కూడా ఈ వ్యవహారం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా రేణు దేశాయ్ ఓ పోస్ట్ షేర్ చేశారు. ఈ నీచులు మరీ ఇంత దారుణంగా మాట్లాడుతున్నారు.. వేరే వాళ్లు షేర్ చేసుకున్న వీడియోల పై ఇలాంటి చెత్త వాగుడంతా వాగుతున్నారు.. ఇలాంటి నీచులను పోలీసులు అరెస్ట్ చేయాలి.. జైల్లో వేసి వాళ్ళను చితక్కొట్టాలి.. వీళ్లని మాత్రమే కాదు .. ఇలాంటివారికి సపోర్ట్ చేస్తున్న వారిని కూడా అరెస్ట్ చేసి లోపల వేయాలి అని మండిపడ్డారు రేణు దేశాయ్.

# వేశ్యగా మారిన అంజలి



కెరీర్ చివరి దశకు వచ్చినపుడు ఛాలెంజింగ్ రోల్స్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు హీరోయిన్లు. ఈ క్రమంలోనే అప్పడప్పుడూ బోల్డ్ కారెక్టర్స్ వైపు అడుగులేస్తుంటారు. ఈ మధ్య ఓ సీనియర్ హీరోయిన్ వరసగా ఇదే చేస్తున్నారు. ఓ వైపు సపోర్టింగ్ రోల్స్ చేస్తూనే.. మరోవైపు గ్లామర్ డోస్ ఎక్కువగా ఉన్న పాత్రలపై కన్నేస్తున్నారు. ఇంతకీ ఎవరా సీనియర్ బ్యూటీ..? అంజలి.. ఈ పేరు వినగానే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, గీతాంజలి లాంటి సినిమాలు గుర్తుకొస్తాయి. అలాంటి క్లీన్ ఇమేజ్ తెచ్చుకున్నారు ఈ సీనియర్ హీరోయిన్. కానీ ఈ మధ్య బోల్డ్ కారెక్టర్స్ వైపు అడుగులేస్తున్నారు ఈ భామ. ముఖ్యంగా వెబ్ సిరీస్‌లలో కోసం కాస్త ఘాటైన పాత్రలు చేస్తున్నారు. తాజాగా బహిష్కరణ అనే సిరీస్‌లో వేశ్యగా నటిస్తున్నారు అంజలి. మొన్నామధ్య గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలోనూ గ్లామర్ కారెక్టర్ చేసారు అంజలి. రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న గేమ్ ఛేంజర్‌లోనూ కీలక పాత్రలో నటిస్తున్నారు ఈ భామ. సినిమాల వరకు గ్లామర్ డోస్ కాస్త తక్కువగానే ఉన్నా.. వెబ్ సిరీస్‌లలో మాత్రం అస్సలు తగ్గదే లే అంటున్నారు అంజలి. పావ కదైగాల్ సిరీస్‌లో లెస్బియన్ పాత్రలో నటించారు ఈ భామ. అలాగే ఝూన్సీలోనూ ఇంటిమేట్ సీన్స్ చేసారు. మొత్తానికి కెరీర్ చివరిదశలో డేరింగ్ కారెక్టర్స్ చేస్తూ ఔరా అనిపిస్తున్నారు రాజోలు సుందరి.

# తప్పు జరిగింది.. క్షమించండి

## యూట్యూబర్ ప్రణీత్ స్పందన

**విశ్వంభర, హైదరాబాద్:** డార్క్ కామెడీ పేరుతో యూట్యుబర్ ప్రణీత్ విచ్చలవిడిగా కామెంట్స్‌పై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు.. దిగొచ్చాడు. హద్దు దాటానని.. క్షమాపణలు చెప్పాడు. గత రెండు రోజులుగా తన పేరెంట్స్‌ను చాలామంది బూతులు తిడుతున్నారని.. వారిని దయచేసి వదలేయాలని తప్పంతా తనదే అన్నాడు ప్రణీత్. ఈ విషయంలో చట్టానికి గౌరవిస్తూ ముందుకు సాగుతానని.. మరోసారి ఇలాంటి పొరపాట్లు చేయనని క్లారిటీ ఇచ్చాడు. నిజానికి ప్రణీత్ నుంచి ఎవరూ క్షమాపణలు ఆశించడం లేదు. ఆయన ఆలోచన విధానం మారాలంటున్నారు. తండ్రీ కూతురుపై ఇంత వల్గర్‌గా మాట్లాడటం అంటే అతని మైండ్‌సెట్ ఏ రకంగా ఉందో అర్థం చేసుకోవాలంటున్నారు. ప్రణీత్ లాంటి వాళ్లపై కఠినచర్యలు తీసుకుంటేనే మరోసారి ఇంకెవరూ ఇలా ప్రవర్తించకుండా ఉంటారని అంటున్నారు. ఓ తండ్రి తన కూతురితో కలిసి సరదాగా వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ వీడియోపై డార్క్ కామెడీ పేరుతో యుట్యూబర్ ప్రణిత్ వల్గర్ కామెంట్స్ చేశాడు. తండ్రీ కూతుళ్ళ బంధాన్ని చెడు కోణంలో చూపిస్తూ నీచంగా మాట్లాడాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హీరో సాయి ధరమ్ తేజ్ రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో ఉండే మృగాల నుంచి పిల్లలని కాపాడుకోవాలంటూ తల్లిదండ్రులకి విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం కూడా చిన్నారుల రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ బ్యూరో ప్రణీత్ హనుమంతుపై ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్) నమోదు చేసింది. లేటెస్ట్‌గా టీవీ9 కథనాలతో ప్రణీత్ సారీ చెప్పాడు. ఈ వీడియో చేసినవారు సమాజానికి ప్రమాదకరం.. అంటూ మంచు మనోజ్, నారా రోహిత్, విశ్వక్ సేన్ వంటి హీరోలు సైతం తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా యూట్యూబ్ వేదికగా రోస్ట్ వీడియోస్ చేస్తూ పాపులర్ అయ్యాడు ప్రణీత్ హనుమంతు. తన వ్యాఖ్యలు శృతిమించి.. ఇప్పుడు నెటిజన్ల ఆగ్రహాన్ని చవి చూస్తున్నాడు.

# మంచు మనోజ్ కూతురికి ఆసక్తికర పేరు..



టాలీవుడ్ హీరో మంచు మనోజ్, భూమా మౌనిక దంపతులు ఏప్రిల్ 13న ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అయితే తాజాగా మనోజ్ తన ముద్దుల కూతురికి నామకరణం చేశారు. మనోజ్ తన కూతురికి 'దేవసేన శోభ MM' అని పేరు పెట్టారు. ఈ పేరును పెట్టడం వెనుక ఉన్న కారణాన్ని కూడా తెలిపారు. "పరమేశ్వరుడి భక్తులమైన మేము ఆ శివుని కుటుంబంలో సుబ్రహ్మణ్య స్వామి సతీమణి పేరు నుంచి 'దేవసేన', మా అత్తగారు శ్రీమతి శోభా నాగిరెడ్డి పేరు నుంచి శోభ కలిసి వచ్చేలా మా పాపకు 'దేవసేన శోభ' అని నామకరణం చేశామని తెలిపారు." ఈ నామకరణ వేడుకకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు మనోజ్.






# నెలల తరబడి ఒకే టూత్‌బ్రష్ వాడుతున్నారా?

ప్రతి వ్యక్తికి నోటి ఆరోగ్యం చాలా ముఖ్యం. మధుమేహం, గుండె జబ్బులను నివారించడానికి మీరు మీ నోటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ నోటి ఆరోగ్యానికి మంచి టూత్ బ్రష్ ఉపయోగించటం చాలా ముఖ్యం. ఎందుకంటే అది పాడైతే మీ దంతాలు దెబ్బ తింటాయి. అనేక ఇతర నోటి సమస్యలు కూడా ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుంది. టూత్ బ్రష్ విషయానికి వస్తే, టూత్ బ్రష్ ఎన్ని రోజుల తర్వాత మార్చాలి..? అనే సందేహం మీకు ఎప్పుడైనా కలిగిందా..? దానికి సమాధానం ఇక్కడ తెలుసుకుందాం.. ఒక బ్రష్‌ను మూడు నెలలకు మించి ఉపయోగించకూడదు. ఒక్కో బ్రష్ ఎక్కువ కాలం వాడకూడదని ప్రతి డెంటిస్ట్ చెబుతారు. మూడు నెలల తర్వాత బ్రష్ పూర్తిగా పనికిరాదు. ఎందుకంటే దీని ఉపయోగం పంటి నొప్పి, రక్తస్రావం సమస్యలను కలిగిస్తుంది. మీ బ్రష్ పాడైపోయిందనడానికి ఇది సంకేతం. జలుబు, దగ్గు లేదా ఫ్లూ వంటి అనారోగ్య సమస్యల నుంచి కోలుకున్న తర్వాత మీరు చేయవలసిన మొదటి పని మీ టూత్ బ్రష్‌ను మార్చడం. ఎందుకంటే మీ టూత్ బ్రష్ వైరస్లు, బాక్టీరియాను మోస్తాయి. దీంతో మళ్లీ అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. కనుక అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత కొత్త టూత్ బ్రష్‌ని ఉపయోగించడం వల్ల దంతాలతో పాటు పూర్తి ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతారు. పెద్దల టూత్ బ్రష్‌ల కంటే చిన్న పిల్లల టూత్ బ్రష్‌లను మరింత త్వరగా మార్చాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే అవి చిన్నవిగా, మృదువుగా ఉంటాయి. పిల్లలు వాటిని నోటిలో పెట్టుకుని నమిలేస్తుంటారు. దీంతో మరింత త్వరగా పాడైపోతుంటాయి. తల్లిదండ్రులు తమ పిల్లల టూత్ బ్రష్ ఎలా పని చేస్తుందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి. దంత వైద్యుల సలహా మేరకు.. ప్రతి మూడు నుంచి నాలుగు నెలలకు టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదా, టూత్ బ్రష్ బ్రిస్టల్స్ మూడు నెలల ముందుగానే విరిగిపోయినా, లేదా చిప్ అయినా సరే.. మీరు వెంటనే ఆ బ్రష్‌ని మార్చేయాలి. ఈ రకమైన టూత్ బ్రష్‌ను ఉపయోగించడం వల్ల కావిటీస్, చిగుళ్ల వ్యాధికి దారి తీసే అవకాశం ఉంటుంది.

# హాట్ వాటర్ లేదా కూల్ వాటర్.. ఏ నీళ్లు తాగితే వెయిట్ లాస్ అవుతారు?



ఈ రోజుల్లో చాలా మంది ఇబ్బంది పడే సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. బరువు పెరగడం చాలా సింపుల్. కానీ బరువు తగ్గాలి అంటే మామూలు విషయం కాదు. ఇప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది బరువు పెరుగుతూ ఉంటున్నారు. పిల్లలు, పెద్దలు అందరూ ఇప్పుడు ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి ఎంతో ట్రై చేస్తున్నారు. మంచి డైట్‌తో పాటు వర్క్ అవుట్స్ కూడా చేస్తే.. మంచి ఫలితం ఉంటుంది. అయితే బరువు తగ్గేందుకు వేడి నీళ్లు ఎంతో హెల్ప్ చేస్తాయని, ప్రతి రోజూ వేడి నీళ్లు తాగితే ఈజీగా వెయిట్ లాస్ అవ్వొచ్చని చాలా మంది అంటారు. మరికొంత మంది చల్లని నీళ్లు తాగాలని అంటున్నారు. మరి వీటిల్లో ఏ నీళ్లు తాగితే బరువు తగ్గుతారు? ఏది ఆరోగ్యానికి బెటరూ ఇప్పుడు తెలుసుకుందాం.


**హాట్ వాటర్**

వేడి నీళ్లు అంటే గోరు వెచ్చటి నీళ్లు మాత్రమే తాగాలి. గోరు వెచ్చగా ఉండే హాట్ వాటర్ తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియకు సహకరిస్తుంది. మల బద్ధకం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యల ఉండవు. శరీరంలో రక్త ప్రసరణ సజావు గా జరుగుతుంది. శరీరం నుంచి విషాన్ని, మలిన పదార్థాలను, చెడు బ్యాక్టీరియాలను బయటకు పంపుతుంది. బాడీని డీటాక్సి ఫై చేస్తుంది. బరువు తగ్గాలి అనుకునే వారు గోరు వెచ్చటి నీళ్లు తాగితే మంచిదే. శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ కూడా కరుగుతుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది.

**కూలింగ్ వాటర్**

చాలా మంది సీజన్ ఏదైనా సరే కూలింగ్ వాటర్ తాగుతూ ఉంటారు. చల్లని నీరు తాగడం వల్ల శరీరానికి కూడా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఆకలి కూడా నియంత్రణలో ఉంటుంది. కానీ కూలింగ్ వాటర్ తాగడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. మల బద్ధకం ఏర్పడుతుంది. జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు వస్తాయి. రోగ నిరోధక శక్తిని తగ్గిస్తుంది. కూలింగ్ వాటర్ ఎప్పుడో ఒకసారి మాత్రమే తాగాలి. బరువు తగ్గించేందుకు ఈ నీళ్లు సహాయం చేయవు.

# కాపురంలో కలతలతో ఇబ్బంది పడుతున్నారా?



సంబంధాలు జీవితంలో ఒక ముఖ్యమైన భాగం.. స్నేహం, ప్రేమ, కుటుంబం, ప్రతి సంబంధం మనకు జీవితంలో ఏదో ఒక ప్రత్యేకతను ఇస్తుంది. కానీ, వివాహబంధం ప్రత్యేకమైనది.. కొన్నిసార్లు అపార్థాలు, తగాదాలు, దూరం సంబంధాలలో చీలికను తెస్తాయి. ముఖ్యంగా ఈ విషయాలు భాగస్వాముల మధ్య పెరగడం ప్రారంభమైతే.. ఈ విషయం విడాకుల వరకు చేరుకోవడానికి ఎక్కువ సమయం పట్టదు. అటువంటి పరిస్థితిలో, మీరు విచ్ఛిన్నమైన మీ సంబంధాన్ని కాపాడుకోవాలనుకుంటే ఈ 4 విషయాలను గుర్తుంచుకోండి.. అవేంటో తెలుసుకోండి.. క్షమాపణ చెప్పడానికి సంకోచించకండి: ఎవరైనా తప్పు చేయవచ్చు. మీరు తప్పు చేసి ఉంటే, దానిని అంగీకరించి, హృదయపూర్వకంగా క్షమాపణ చెప్పండి. క్షమాపణ చెప్పడంలో ఆలస్యం చేయవద్దు, సమయం గడిచేకొద్దీ సంబంధం మరింత చెడిపోవచ్చు. బహిరంగ సంభాషణ: సంబంధంలో బహిరంగ సంభాషణలు చేయడం చాలా ముఖ్యం. మీకు ఏదైనా ఫిర్యాదు లేదా కోపం ఉంటే, దానిని ప్రశాంతంగా, గౌరవప్రదంగా వ్యక్తపరచండి. ఒకరినొకరు వినండి.. ఒకరి అభిప్రాయాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. నమ్మకం నిజాయితీని కాపాడుకోండి: ఏదైనా సంబంధానికి పునాది నమ్మకం.. నిజాయితీపై ఆధారపడి ఉంటుంది. మీరు విచ్ఛిన్నమైన సంబంధాన్ని మళ్లీ కనెక్ట్ చేయాలనుకుంటే, మీరు నమ్మకం.. నిజాయితీతో ముందుకు సాగాలి. భాగస్వామికి ఆ నమ్మకాన్ని కలిగించాలి.. ఓపికపట్టండి: తెగిపోయిన సంబంధాన్ని మళ్లీ బలంగా మార్చుకోవడానికి సమయం పడుతుంది. ఓపికగా ఉండండి.. బంధాన్ని ఎప్పుడూ వదులుకోవద్దు. ఓపికతో ప్రేమతో ముందుకు సాగండి. అప్పుడే భాగస్వామికి నమ్మకం కలుగుతుంది.. ఏదైనా ఒక్కసారిగా మారిపోదు.. కాలక్రమేణ అభిప్రాయాలు మారుతూ ఉంటాయి..

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com